


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 05-01-2020 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 102 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏసీబీకి నూతన డైరెక్టర్ జనరల్ నియామకం

### కుమార్ విశ్వజిత్ - సీతారామాంజనేయులు

### పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం



అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ జనరల్ కుమార్ విశ్వజిత్‌ను బదిలీ చేస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

విశ్వజిత్ స్థానంలో రవాణాశాఖ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సీతారామాంజనేయులును ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఏపీపీఎస్సీ కార్యదర్శిగానూ సీతారా మాంజనేయులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక రవాణా, రహదారులు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న ఎం.తిరుమల కృష్ణబాబుకు రవాణాశాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదిలాఉండగా.. రాష్ట్రంలో అవినీతి నిరోధక చర్యల విషయంలో ఏసీబీ పనితీరు ఆశించిన మేర లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

## విశాఖ కేంద్రంగా ఇన్‌సైడర్ ట్రేడింగ్

### మాజీ ఎంపీ రాయపాటి




గుంటూరు: రాజధాని మార్పు వ్యవహారాల్లో విశాఖను కేంద్రంగా చేసుకొని ఇన్ సైడర్ ట్రేడింగ్ జరుగుతోందని మాజీ ఎంపీ

రాయపాటి సాంబశివరావు ఆరోపించారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ విశాఖలో భూములను నోటిఫై చేస్తున్నారని ఆయన ఆరోపించారు . ప్రస్తుత పరిస్థితుల్లో అమరావతి ప్రాంతంలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగితే డబ్బులు రావని అందుకే విశాఖ వెళ్లి అక్కడ భూములు కొనుగోలు చేస్తున్నారన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు . - వైకాపా మంత్రులు, నాయకులు, కార్యకర్తలు విశాఖలో భారీగా భూములు కొన్నారని చెప్పారు . అక్కడ కూడా రాజధాని తీసేసి కర్నూలు వెళితే భూములు కొన్న వారు విషం తాగి చనిపోవాల్సిందేనని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు . సీఎం జగన్ ముఖ్య సలహాదారులే ఆయనకు తప్పుడు సలహాలు ఇస్తున్నారని దుయ్యబట్టారు . అందువల్లే ఆయన రాంగ్ ట్రాక్ లో పయనిస్తున్నారని ఆక్షేపించారు . చంద్రబాబు పై కక్ష్య సాధింపులో భాగంగానే జగన్ రాజధానిని మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారని రాయపాటి ఆరోపించారు .

### భూములు కొట్టేసిన

## ఎలుకలన్నీ బయటకొస్తున్నాయి



అమరావతి: రాజధాని అంశంలో చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి ట్విటర్ ద్వారా విరుచు కుపడ్డారు. ఇన్ సైడర్ ట్రేడింగులో భూములు చౌకగా కొట్టేసిన ఎలుకలన్నీ కలుగుల్లో నుంచి బయటికొస్తున్నాయంటూ ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేస్తామని, దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండని సవాళ్లు విసురుతున్నారని ఆయన ట్వీట్ చేశారు. సీఐడీ లేదా సీబీఐతో దర్యాప్తు జరిపించమని లేఖలు రాయండి మీరు నిప్పులో తుప్పులో తేలుతుంది అంటూ సవాలు విసిరారు.

'విక్రమార్కుడు- భేతాళ కథల్లోని భేతాళుడితో పోల్చదగ్గ వ్యక్తి చంద్రబాబు. రకరకాల మ్యానిప్యులేషన్లతో తప్పించు కుంటూ వస్తున్నాడు. చేసిన తప్పుల నుంచి శాశ్వతంగా ఎవరూ బయట పడలేరని త్వరలోనే ఆయనకు అర్థమవుతుంది. కుతంత్రాలతో ప్రజలను రెచ్చగొట్టి తను రక్షణ పొందాలని చూస్తుంటాడు' అని విజయసాయిరెడ్డి విమర్శలు గుప్పించారు. గతంలో కూడా 'ఎలక్షన్ల ముందు కూడా ఇలాగే దుష్ప్రచారం చేశారు. వైఎస్ జగన్ సీఎం అయితే

తరువాయి 2లో..

### స్కూల్ బస్సు ప్రమాదంపై సీఎం జగన్ ఆరా



అమరావతి: కర్ణాటకలోని ఉడిపి వద్ద అనంతపురం జిల్లా కదిరి స్కూల్‌బస్సుకు ప్రమాదంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరా తీశారు. ప్రమాద వివరాలను సీఎంవో అధికారులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమేఊ సహాయ కార్యక్రమాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే గాయపడ్డ వారికి చికిత్స అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. విద్యార్థులు తిరిగి క్షేమంగా రావడానికి తగిన ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. కాగా బస్సు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందగా, మరో అయిదుగురు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కాగా కర్ణాటక శివమొగ్గ జోగ్‌ఫాల్స్ అటవీ ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం

తరువాయి 2లో..

### ఈ నెల 8న మూతపడనున్న

## బ్యాంక్‌లు, ఏటీఎమ్‌లు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాలను, బ్యాంకింగ్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ బ్యాంక్ యూనియన్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్యాంక్‌లు బంద్ చేపడుతున్నాయ ి. ఈ నెల 8న(బుధవారం) విధులకు రావొద్దని బ్యాంక్ యూనియన్లు ఉద్యోగులకు సూచించాయి. కేంద్ర ట్రేడ్ యూనియన్లు చేపడుతోన్న ఆల్ ఇండియా జనరల్ స్ట్రయిక్‌లో పాల్గొనాలని బ్యాంక్ యూనియన్లు కూడా నిర్ణయించాయి. దీంతో సమ్మె ప్రభావం దేశవ్యాప్తంగా బ్యాంకులపై పడనున్నాయి. బుధవారం రోజున బ్రాంచ్‌ల్లో జరిగే సాధారణ బ్యాంకింగ్ సేవలన్నీ నిలిచిపోనున్నాయి. ఈ సమ్మె ప్రభావం ఏటీఎం సేవలపై కూడా చూపనున్నట్టు బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు మాత్రం ఈ సమ్మెకు ప్రభావితం కావు. స్ట్రయిక్ రోజు ఎలాంటి క్లరికల్ వర్క్‌ను చేపట్టవద్దని తమ సభ్యులను ఆదేశించినట్టు ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫిడరేషన్(ఏఐబీఓసీ) జనరల్ సెక్రటరీ సౌమ్య దత్తా చెప్పారు.

## అక్కడ రాజధాని సాధ్యం కాదని అప్పుడే చెప్పారు



తిరుపతి : చంద్రబాబు చాలా అసహనంతో ఉన్నారని, ఏరోజు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని మంత్రి బొత్స సత్యనారాయణ ఎద్దేవా చేశారు. అమరావతి అంశంపై ధర్నాలు, దీక్షలు చేయాలంటూ బాబు రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వద్ద మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. శివరామకృష్ణ కమిటీ ఏం చెప్పిందో అందరికీ తెలుసునని బొత్స అన్నారు. పరిపాలన వికేంద్రీకరణ ఉండాలని శివరామకృష్ణ కమిటీ చెప్పిందని ఆయన గుర్తు చేశారు. విజయవాడ, గుంటూరు మధ్య వ్యవసాయ భూముల్లో.. రాజధాని నిర్మాణం సాధ్యం కాదని కమిటీ చెప్పిందని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డితో కలిసి తుకివాకంలోని బయోగ్రీన్ సిటీని బొత్స సందర్శించారు. తిరుపతిలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. గరుడవారధి పనులను పరిశీలించామని అన్నారు. రూ. 9 కోట్లతో ప్రకాశం పార్క్‌ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిని పెంచాలని నిర్ణయించామని తెలిపారు. దానికోసం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని అన్నారు. శ్రీకాళహస్తి పట్టణాబివృద్ధికోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని బొత్స తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖకంటే విజయవాడ పెద్ద నగరమని చంద్రబాబు అంటున్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవమని చెప్పుకునే బాబు కాకి లెక్కలతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. శివరామకృష్ణ కమిటీ నివేదికను ఆయన తుంగలో తొక్కారు. రాజధాని నిర్మాణానికి తొలిదశలో రూ.52 వేల కోట్లకు బాబు టెండర్లు పిలిచారు. ఇప్పుడేమో రూ.3 వేల కోట్లు ఖర్చు పెడితే సరిపోతుందంటున్నారు. రైతుల వద్ద తీసుకున్న పొలాలు లే అవుట్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.17 వేల కోట్లు ఖర్చు చేయాలనుకున్నారు. కేవలం కన్సల్టెంట్లకు రూ.800 కోట్లు అగ్రిమెంట్ చేసుకున్నారు. రూ.330 కోట్లు విడుదల చేశారు. ఇవన్నీవాస్తవం కాదా..? చంద్రబాబు చేసిన తప్పులను సీఎం జగన్ సరిదిద్దుతున్నారు. రాష్ట్ర సమగ్ర అభ్భివృద్ధికోసం జీఎన్ రావు కమిటీని వేశాం. విశాఖలో సచివాలయం.. అమరావతిలో రాజ్‌భవన్, అసెంబ్లీ.. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని జీఎన్‌రావు కమిటీ చెప్పింది. విశాఖలో, అమరావతిలో హైకోర్టు బెంచ్‌లు సూచించింది. రాజధానికోసం చంద్రబాబు ఖర్చు చేసిన రూ.5400 కోట్లలో రూ.1500 కేంద్రం ఇచ్చింది. ప్రపంచంలోనే బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) మూడో స్థానంలో ఉంది. బీసీజీ సంస్థతో గతంలో పనిచేసి ఇప్పుడు పనికి రాదంటున్నారు. బీసీజీకి రిపోర్టు ఇచ్చే అధికారం ఎవరిచ్చారని బాబు

తరువాయి 2లో..

## ప్రజల మీద మక్కువతో అభివృద్ధి: వంగా గీత



తూర్పుగోదావరి: అన్ని ప్రాంతాల ప్రజలు అభివ ృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించినట్లే బోస్టన్ కమిటీ నివేదిక వచ్చిందని ఎంపీ వంగా గీత అన్నారు. కాకినాడ మీడియా సమావేశంలో శనివారం ఆమె మాట్లాడుతూ.. మూడు రాజధానులు- రెండు జోన్లు అనే కాన్సెప్ట్‌ను బోస్టన్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. కమిటీలో వివిధ రంగాలకు చెందిన నిపుణులు ఉన్నారని తెలిపారు. నేల స్వభావం రీత్యా అమరావతి ప్రమాదకరంగా ఉందని, ఈ విషయం సాధారణ రైతును అడిగినా చెబుతాడని అన్నారు. వ్యయభారం లేకుండా రాజధానిని నిర్మించుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ అభివ ృద్ధి జరగాలని పేర్కొన్నారు. బాధ తక్కువ.. బాగు ఎక్కువతో రాజధానుల నిర్మాణం జరుగుతుందని వంగా గీత చెప్పారు. సీఎం జగన్ ఎవతరి మీద కోపంతోనో, కక్షతోనో ఈ అధికార వికేంద్రీకరణ చేయలేదని, ప్రజల మీద మక్కువతో ఏపీ అభివ ృద్ధి కోసమే చేస్తున్నారని పేర్కొన్నారు. తప్పకుండా ఇది విజయం సాధిస్తుందని, సీఎం జగన్‌కు ప్రజలంతా నీరాజనాలు పలికి అభినందించే రోజులు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీ అభివ ృద్ధి అనేది ఇప్పుడే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు



తాడేపల్లి: గ్రీన్‌ఫీల్డ్ క్యాపిటల్ సాధ్యంకాదన్న శివరామకృష్ణ కమిటీ సూచనలను చంద్రబాబు నాయుడు పట్టించుకోలేదని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. చంద్రబాబు తన వర్గం నేతలతో మరో కమిటీ వేశారని.. తాను నిర్ణయించుకున్నది ఆ కమిటీతో చెప్పించారని తీవ్రంగా విమర్శించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 13 జిల్లాల్లో 7 జిల్లాలు వెనకబడి ఉన్నాయని.. రాష్ట్రాన్ని ఆరు ప్రాంతాలుగా విభజించాలని బీసీజీ సూచనలు చేసిందని తెలిపారు. సమగ్రాభివృద్ధి కోసం బీసీజీ ప్రభుత్వం ముందుకు రెండు ఆప్షన్లు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వనరులను అధ్యయనం చేసి ఆ కమిటీ నివేదికను వెల్లడించిందని అప్పలరాజు తెలిపారు. అదేవిధంగా పోలవరం, పెన్నా-గోదావరి అనుసంధానం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై దృష్టి పెట్టాలని బీసీజీ సూచనలు చేసిందన్నారు. శ్రీబాగ్ ఒప్పందంపై చంద్రబాబుకు నమ్మకం లేదా అని అప్పలరాజు సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు తప్ప వికేంద్రికరణను అందరూ హర్షిస్తున్నారని అన్నారు. విశాఖలో క్యాపిటల్ పెట్టడం చంద్రబాబుకు ఇష్టం ఉందో.. లేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అమరావతిలో చంద్రబాబు ఎందుకు శాశ్వత భవనాలు నిర్మించలేని అప్పలరాజు దుయ్యబట్టారు. లక్షల కోట్లు ఒకే ప్రాంతంలో పెట్టడం సరికాదని హితవు పలికారు. చంద్రబాబు గ్రాఫిక్స్ చూపించి ప్రజలను మోసం చేశారని అన్నారు. రాజధాని పేరుతో చంద్రబాబు అక్రమాలకు పాల్పడారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో పరిపాలనంతా ఒకేచోట కేంద్రీకృతం అవడంతో నష్టపోయమని ఆయన అన్నారు. అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి వికేంద్రీకణ జరుగుతుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బ్రహ్మాండమైన ఆలోచనలు చేశారని అప్పలరాజు కొనియాడారు. నీళ్లు, నిధులు, పరిపాలన అందిరికీ అందాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని గుర్తు చేశారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి చంద్రబాబు పబ్బం గడుపుతున్నారని అప్పలరాజు మండిపడ్డారు. చంద్రబాబు డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.



# మొక్కల పెంపకం ద్వారా పర్యావరణం పరిరక్షించుకోవచ్చు

- విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము






సబ్బవరం : మొక్కలు పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షంచు వచ్చని వైసిపి విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము పేర్కొన్నారు .మండల కేంద్రంలోని గురువారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రోజా వనం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము పాల్గొని జూనియర్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కోటన రాము మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను నాటాలి వాటిని సం రక్షించుకోవాలని అన్నారు .ప్రముఖ సినీనటి రోజాను ఆదర్శంగా అన్ని విద్యాలయాలను రోజా వనం లా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పెట్టుకున్నమన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రజలకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త అజిత్ వాసన్, కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్, ఐ ఎన్ యు ఉపాధ్యాయులు నాగేష్, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి, సుందర్ రావు శ్రీనివాస రావు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చక ట్రైనింగ్ పూర్తయిన వారికి ప్రశంసా పత్రములు అందజేసిన ఈవో త్రినాధరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు అర్చక ట్రైనింగ్ అకాడమీ (ఏటిఏ) వారిచే ది.03.01.2020 నుండి ది.04.01.2020 వరకు అర్చకులకు ట్రైనింగ్ నిర్వహించి వారికి ప్రశంసా పత్రములును శనివారం దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు చేతుల మీదగా అందజేసారు.ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు,అర్చకులు పాల్గొన్నారు.

## ఏజేన్సీల్లో గిరిజనులకే కేటాయించాలి



శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వర రావు

అనకాపల్లి : గిరిజన ప్రాంతాల్లో స్థానికేతరులకు స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించడం అన్యాయమని గిరిజనులకు రాజకీయ అవకాశాలు దూరం చేసే విధంగా ఉందని శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వర రావు ఒక ప్రకటనలో ప్రభుత్వంపై మండి పడ్డారు షెడ్యూల్డ్ ప్రాంతంలో స్థానిక సంస్థల పదవులు గిరిజనులకుమాత్రమే చెందేలా చేసి వారి హక్కులను కాపాడా ల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందా జగదీష్ తెలిపారు ఏజెన్సీలో ఉన్న ఒక్క స్థానం కూడా షెడ్యూల్ ట్రైబల్ లకు కేటాయిం చకపోవడం విచారకరం గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు ప్రజాప్రతినిధులుగా ఉంటే గిరిజనుల ప్రయోజనాలకు భంగం వాటిల్లుతుందని ఏజెన్సీలో రొటేషన్ పద్ధతిలో అమలు చేయడం వల్ల గిరిజనులు కు రాజ్యాంగం కల్పించిన వారి హక్కులు కోల్పో తున్నారు. మైదాన ప్రాంతంలో నామమాత్రంగా ఉన్న గిరిజనులకు జనాభా ప్రాతిపదికన తీసుకొని వారికి గిరిజన రిజర్వేషన్లు అమలు చేయడ వలన గిరిజన ప్రాంతాల్లో వాటి ప్రయో జనాలు దెబ్బతింటాయి గిరిజన ప్రాంతం1/70 పీసా చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు హక్కులన్నీ చెందుతాయి.

గిరిజనులను హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్సీ నాగ జగదీశ్వరరావు తెలియజేశారు.

## చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి

నాతవరం ఎస్సై రమేష్



నాతవరం : చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలని నాతవరం ఎస్సై జె.రమేష్ సూచించారు. శనివారం ములగపూడి రామకోవెల వద్ద మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసుశాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. ఆపద వచ్చినప్పుడు వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిలు సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో నాటుసారా అమ్మకాలు, తయారీ చేపట్టిన వారిపై సమాచారం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీలకు జూనియర్ కళాశాల విద్యార్థి



నర్సీపట్నం : ఈ నెల 2, 3 తేదీల్లో రాష్ట్ర స్థాయి యువజన ఉత్స వాల్లో భాగంగా విశాఖపట్నం వుడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పెయింటింగ్ పోటీల్లో నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థి కె.సాయి ప్రథమ బహుమతి సాధించి జాతీయ స్థాయి న్యూఢిల్లిలో ఈ నెల 12వ తేదీన జరిగే పోటీలకు ఎంపికయ్యాడు.

# జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ పై స్పెషల్ డ్రైవ్

- బడి, వీధి, అనాధ పిల్లలను పనిలో పెట్టవద్దు - రూరల్ ఎస్పి అట్టాడ బాపూజీ



విశాఖ రూరల్ క్రైమ్ : రాష్ట్ర డి.జి.పి గౌతమ్ సావంగ్ ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పోలీసు అధికారులు, పోలీసు బృందాలు, ఐసిడిఎస్, ఎన్జిఓ సభ్యులు జిల్లా వ్యాప్తంగా విస్త ృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 111 మంది (83 బాలురు, 28 మంది బాలికలు) వీరిలో వీధి, అనాధ బాలలను బాలలను రెస్క్యు చేసిన జిల్లా పోలీసులు.పిల్లలను అనాథలుగా వదిలివేయ కూడదు... బాల కార్మికులుగా పని చేయించకూడదు.. పిల్లలను బాగా చదివించుకోవాలని... పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించి కౌన్సిలింగ్ నిర్వహించిన....21 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు,9 మందిని ఐసిడిఎస్ అధికారులు ద్వారా హోమ్ కి జిల్లా పోలీసులు అప్పగించారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలలో "ఆపరేషన్ ముస్కాన్" నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులకు తెలియజేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన "ఆపరేషన్ ముస్కాన్" లో భాగంగా జిల్లాలో తప్పిపోయిన బాలలతో పాటు రైల్వే స్టేషన్ లు, బస్ స్టాండ్ లు, ప్లాట్ ఫారాలు, హోటల్ లు, డాబాలు, ఆటో గ్యారేజీలలో బాల కార్మికులుగా మార్చబడిన 14 సంవత్సరం లోపు వీధి, అనాధ బాలలను గుర్తించడం జరిగింది. జిల్లాలో అన్ని పోలీసుస్టేషన్‌ల పరిధులలో శనివారం ఉదయం నుండి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చిన్న పిల్లలను (హోటళ్ళు, ఆటో గ్యారేజ్, డాబాలలో తదితర ప్రదేశాలలో) ఎక్కడా కూడా బాల కార్మికులుగా పని చేయించకూడదు అని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తల్లిదండ్రులు ఉండి కూడా పిల్లలను అనాథలుగా వదిలివేస్తున్న తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేస్తున్న అధికారులు. పిల్లలను బాగా కష్టపడి చదివించాలని తెలియజేస్తున్నారు. ఐసిడిఎస్, ఎన్జిఓల సహకారం కూడా తీసుకుంటున్నారు. ఆపరేషన్ ముస్కాన్ లో రక్షించిన ప్రతి ఒక్క బాల, బాలికలకు సంబంధించిన వారి వివరాలను పోలీసుస్టేషన్ రికార్డులలో నమోదు చేస్తున్నారు. వారు ఏ పని కోసం వచ్చారు, ఏ ప్రాంతం నుండి వచ్చారు, ఎందుకు వచ్చారు, ఎప్పటి నుండి ఇక్కడ ఉన్నారు. వారికి ఎలాంటి సమస్యలున్నాయో తెలుసుకుని వారి తల్లిదండ్రులకు అప్పగిస్తున్నామన్నారు. అనాథలుగా ఉన్నట్లయితే ఎన్జిఓలకు అప్పగిస్తున్నామన్నారు. ఎన్జిఓలు అనాథ పిల్లలకు సరైన సదుపాయాలు కల్పించే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ లోనే భాగంగానే విశాఖపట్నం జిల్లాలో కూడా ఆపరేషన్ ముష్కాన్ చేపట్టడం జరిగిందన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భూములు కొట్టేసిన ఎలుకలన్నీ బయటకొస్తున్నాయి

భూములు లాక్కుంటారని, ఇళ్లలోంచి వెళ్లగొడతారని,

రౌడీరాజ్యం వస్తుందని భయానక దృశ్యాలు చూపించారు. ప్రజలు మిమ్మల్నే అధికారం నుంచి విసిరి కొట్టి బుద్ధి చెప్పారు. అయినా అవే గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారంటూ' మండిపడ్డారు. మరో ట్వీట్‌లో.. 'తీసేసిన తహశీల్దారులంతా పళ్లు పటపట కొరుకుతున్నారు. విషం కక్కడంలో పోటీలు పడుతున్నారు. వైఎస్ జగన్ గారి నివాసం మీ హయాంలోనే పూర్తయింది. అనుమతి లేకపోతే అప్పుడు నోళ్లెందుకు పెగల్లేదు అంటూ విమర్శించారు. లింగమనేని గెస్ట్ హౌజులా నదిని పూడ్చి కట్టింది కాదు కదా. తోక కనిపించకున్నా అదిగో పులి అనే బ్యాచ్ తయారైందంటూ' మరో ట్వీట్‌లో విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

## అక్కడ రాజధాని సాధ్యం కాదని అప్పుడే చెప్పారు

అనడం సిగ్గుచేటు. 13 జిల్లాల అభివృద్ధే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం. 5 కోట్ల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం.

రూ. లక్షా 10 వేల కోట్లతో ఒక రాజధాని నిర్మాణం జరపడం సాధ్యమేనా..? పోలవరం పూర్తి చేయాల్సిన బాధ్యత లేదా..? ఎన్ని ఇబ్బదులున్నా ప్రభుత్వం ముదుకెళ్తుంది పవన్ కల్యాణ్ సహనం కోల్పోతే ఇంట్లో కూర్చోవాలి. ఘీంకారాలు చేస్తే సహించేది లేదు. రాబోయే తరాల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటారు. ప్రజలు కూడా అర్థం చేసుకుని సహకరించాలి. రాజధాని ప్రకటనకు ముందే బాబు వ్యక్తులు అక్కడ భూములు కొన్నారు. అమరావతి రాజధానిగా ప్రకటించిన తర్వాత చంద్రబాబుకు చెందిన వ్యక్తులు భూములను సీఆర్‌డీఏ పరిధిలో కలిపారు. ఇది చంద్రబాబు అవినీతికి పరాకాష్ట. ప్రభుత్వం అంటే రియల్ ఎస్టేట్ వ్యాపారమా..! దళారి వ్యాపారమా..! విశాఖలో రూ.10 వేల కోట్లు ఖర్చు పెడితే హైదరాబాద్‌ను మించిన రాజధాని తయారవుతుందిఅని బొత్స అన్నారు.

## స్కూల్ బస్సు ప్రమాదంపై సీఎం జగన్ ఆరా

జరిగింది. గాయపడ్డ విద్యార్థులలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. చిన్నారుల వెంట వెళ్లిన టీచర్, వంట మనిషి కూడా గాయపడినట్లు సమాచారం. డ్రైవర్ మద్యం సేవించి నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పాఠశాల హెచ్ఎం రాజేంద్రన్ సాక్షికి ఫోన్ ద్వారా తెలిపారు. ఈ నెల 2వ తేదీన కదిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులతో కలిసి 45మంది విద్యార్థులు విహారయాత్రకు వెళ్లారు. శుక్రవారం రోజంతా జోగ్ జలపాతం వద్ద ఆనందంగా గడిపారు. తర్వాత రాత్రిపూట బస చేసేందుకు మురిడి బయలుదేరగా మార్గంమధ్యలో బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఆ దారిగుండా వెళుతున్న ఇతర వాహనాల డ్రైవర్లు సమీపంలోని పోలీసులకు తెలియజేయడంతో వారు అనంతపురం జిల్లా ఎస్పీ సత్యాయేసుబాబుకు సమాచారం ఇచ్చారు. గాయపడినవారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## పారదర్శకంగా అమ్మఒడి లబ్ధిదారుల ఎంపిక

విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్



అమరావతి: అమ్మఒడి పథకం లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని గ్రామాలు, పాఠశాలల్లో అమ్మఒడి లబ్ధిదారుల జాబితాలు పెట్టామని వెల్లడించారు. ఇప్పటి వరుకు 43 లక్షల మంది తల్లులను లబ్ధిదారులుగా గుర్తించామని పేర్కొన్నారు. తెల్ల రేషన్‌కార్డు, ఆధార్, బ్యాంక్ ఖాతాలను తనిఖీ చేసి లబ్ధిదారులను గుర్తించామన్నారు. అమ్మ ఒడి పథకం కోసం రూ.6,400 కోట్లు కేటాయించామని తెలిపారు. ఈ నెల 9న చిత్తూరులో అమ్మఒడి పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. దేశంలో అమ్మఒడి పథకం అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. 5వ తేదీ వరకు ఎంతమంది లబ్ధిదారులను గుర్తిస్తే అంత మందికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. ముందుగా ఒక్క రూపాయి ఖాతాల్లో వేసి లబ్ధిదారుల ఖాతాలను తనిఖీ చేస్తామని తెలిపారు. 9న ఒకేసారి రూ.15వేలు జమ చేస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

## ప్రతి జిల్లాలో దిశ ప్రత్యేక కోర్టు



అమరావతి: ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దిశ2019 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆ చట్టం పరిరక్షణ ప్రత్యేకాధికారి కృతికా శుక్లా తెలిపారు. ఇందుకోసం జిల్లాకో ప్రత్యేక కోర్టు, ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్, బోధనాస్పత్రుల్లో వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రంలోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఆస్పత్రుల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడిన నిందితులకు 21 రోజుల్లోనే కఠిన శిక్ష పడేలా ఈ చట్టాన్ని రూపొందించారన్నారు. చట్టం అమలుకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనతోపాటు సిబ్బంది నియామకాలకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదలవుతుందని వెల్లడించారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి, సిబ్బందిని కూడా నియమిస్తామని తెలిపారు. అలాగే కమాండ్ కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బాధితురాలు ఆస్పత్రిలో చేరిన ఆరు గంటల్లోనే వైద్య నివేదికలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ఈనెల 7 నుంచి దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, కాల్ సెంటర్ కూడా ప్రారంభిస్తామని వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జనవరి నెలను దిశ మాసంగా పరిగణిస్తున్నామన్నారు. ఈ నెలాఖరు నాటికల్లా దిశ చట్టం అమలులోకి వచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిర్భయ చట్టం కంటే ఈ దిశ చట్టం ఎంతో పటిష్టమైనదని చెప్పారు. దిశ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం లభించాల్సి ఉందని చెప్పారు. వైఎస్సార్ కిశోరి వికాస పథకం కింద ప్రాథమిక స్థాయి నుంచే వ్యక్తిగత రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్)పై అవగాహన కల్పిస్తామని కృతికా శుక్లా తెలిపారు.

## ఇరాన్ కమాండర్‌ను అమెరికా ఎలా చంపిందంటే?

న్యూఢిల్లీ : ఇరాన్ అత్యున్నత స్థాయి మిలటరీ కమాండర్ ఖాసీం సులేమానిని అమెరికా సైనిక సెంట్రల్ కమాండ్ డ్రోన్ క్షిపణిల ద్వారా చంపిన విధానం చూస్తే అమెరికా సాంకేతిక సంపత్తి సామర్థ్యం ఏమిటో స్పష్టం అవుతుంది. సిరియా నుంచి బయల్దేరి ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోని విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం దిగిన సులేమాని, ఇరాక్‌లో ఇరాన్ తరపున పనిచేస్తున్న ప్రైవేట్ సైన్యం డిప్యూటి కమాండర్ అబూ మెహదీ అల్ ముహందీస్‌తో కలిసి విమానాశ్రయం కార్గో ప్రాంతానికి వెళ్లారు. అక్కడ వారిద్దరు కలిసి ఒక టయోటా ఎస్‌యూవీలో ఎక్కగా, వారిద్దరు బాడీ గార్డులైన ఎనిమిది మంది మరో టయోటా ఎస్‌యూవీలో ఎక్కి విమానాశ్రయం బయటకు వచ్చారు. అప్పటికే ఖతార్‌లోని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయం నుంచి బయల్దేరిన యూఎస్‌ఎంక్యూ 9 రీపర్ డ్రోన్ సులేమాని, అబూ మెహదీ ప్రయాణిస్తున్న ఎస్‌యూవీ కారుపై రెండు లేజర్ గైడెడ్ క్షిపణిలను, వారి బాడీ గార్డులు వెళు తున్న కారుపైకి మరో క్షిపణిని ప్రయోగించింది. అవి గురితప్పకుండా కార్లను ఢీకొనడంతో పేలుడు సంభవించి రెండు వాహనాలు పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. ఈ సంఘటనలో రెండు కార్లలో వెళుతున్న మొత్తం పది మంది మరణించారు. సులేమాని శరీర శకలాలను ఆయన చేతి ఉంగరం ద్వారా గుర్తించినట్లు ఇరాన్ వర్గాలు తెలిపాయి. ఇద్దరు పైలెట్లు ఉండే ఈ రీపర్ డ్రోన్ గంటకు 230 కిలోమీటర్ల వేగంతో దూసుకురావడమే కాకుండా నిశ్శబ్దంగా ప్రయాణించడం విశేషం.

# ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయి

## వైసీపీ అధికార ప్రతినిధి కరుణాకరరెడ్డి



భీమునిపట్నం: అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో వైసిపి ప్రభుత్వం ఎటువంటి వివక్షత చూపటం లేదని జిల్లా వై సీపీ అధికార ప్రతినిధి చిల్ల కరుణాకర రెడ్డి అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 6 నెలలలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో జగన్ ప్రభుత్వం సఫలీకృతం అయ్యిందని దీనిని ఓర్వలేని టిడిపి నాయకులు ప్రభుత్వం పై బురద జల్లు తున్నారని అన్నారు. ఆటో నడిపే వారికి, రైతు భరోసా, అమ్మవడి మొదలైన ఎన్నో పథకాలలో ప్రభుత్వం అర్హులందరికీ లబ్ది చేకూరేలా చేసిందని ఎక్కడా ఎటు వంటి వివక్షత చూపలేదని, అటు వంటివి ఏమైనా చూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన భీమిలి టిడిపి డివిజన్ అధ్యక్షుడు గంటా నూక రాజుకి సవాల్ విసిరారు. లేనిపోని ప్రెస్ మీట్ లు పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని ఆయన నూకరాజుకి సూచించారు. ప్రభుత్వ పథకాలు అమలు విషయంలో ఎటు వంటి వివక్షత లేదని అర్హులైన వారికి తప్పకుండా ఆ పథకాల లబ్ది చేకూరుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు అల్లిపిల్లి నర్సింగ రావు, జీరు వెంకట రెడ్డి, బి.సి సెల్ అద్యక్షుడు వాసుపల్లి కొండబాబు, ఎ.రామునాయుడు, అల్లిపిల్లి కోదండ రావు, ప్రచార కమిటీ అద్యక్షులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కొండ్రు రామ సూరప్పడు, రామ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ జగనన్న అమ్మఒడి పథకం



అమ్మఒడి పథకంపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న రీసోర్సు ఉపాధ్యాయులు కె.వి.ఎం.నాయుడు

చోడవరం : అర్హతగల ప్రతి ఒక్కరికీ జగనన్న అమ్మఒడి పథకం ద్వారా ప్రభుత్వం 15 వేల రూపాయలు అందచేస్తుందని రీసోర్సు ఉపాధ్యాయులు కె.వి.ఎం.నాయుడు తెలిపారు. మండలంలోని అడ్డూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మఒడి కార్య క్రమంపై విద్యార్థుల తల్లిదండ్రులకు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మఒడి పథకంలో గుర్తించబడ్డ తల్లిదండ్రులు, లేదా సంరక్షకుల జాబితా ప్రదర్శించడం జరిగిందని, ఇంకా ఎవరైనా గుర్తించవలసిన అర్హులు ఉంటే తగిన ధృవ పత్రాలతో మండల విద్యాశాఖాధికారిని సంప్రదిం చాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, ఉపాధ్యా యురాలు సుధా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం ఉపాధ్యక్షులుగా నక్కపల్లి శ్రీనివాస్



చోడవరం : ఆంధ్రప్రదేశ్ వాయిద్య కళాకారుల సంఘం ఉపాధ్యక్షులుగా విశాఖపట్నం జిల్లా నక్కపల్లికి చెందిన ప్రముఖ క్లారినేట్ విద్వాంసులు ఉప్పలపు గురుమూర్తి కుమారుడు, ప్రముఖ సాక్సోఫోన్, మేండలీన్ విద్వాంసుడు ఉప్పలపు శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

ఏ.పి వాయిద్య కళాకారుల సంఘం,ఏ.పి నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారుల శిక్షణా కేంద్రం సంయుక్తంగా విజయవాడలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ శాసన సభ్యులు సుబ్బరాజు, రాష్ట్ర అధ్యక్షులు గోనుగుంట్ల యలమందరావు చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందుకున్నారు. వాయిద్య కళాకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఉప్పలపు శ్రీనివాస్‌ను సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సి.హెచ్.రాజేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు నానాజీ, విశాఖపట్నం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముచ్చుపల్లి వెంకటరమణ, యర్రవరపు అప్పారావు,ముచ్చుపల్లి లోవేశ్వరి, అంభేరుపురం ప్రముఖ క్లారినేట్ విద్వాంసులు ముచ్చుపల్లి గంగరాజు తదితరులు అభినందించారు.

# దేశ చరిత్రలో నిలిచిన వ్యక్తి సావిత్రిబాయి పూలే

## పూలే జయంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



సబ్బవరం : విశాఖపట్నం వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము, వంశి కృష్ణ శ్రీనివాస్, దోణంరాజు శ్రీనివాస్, నగర అధ్యక్షులు రామన్న పాత్రుడు మరియు వైసీపీ నాయకులు పాల్గొని సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా విశాఖ బి సి సెల్ అధ్యక్షులు కోటన రాము మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశ చరిత్రలో నిలిచిన వ్యక్తి అని అన్నారు. మహిళా లోకానికి వెలుగును ప్రసాదించిన మహిళ అన్నారు, దేశ చరిత్రలోనే సావిత్రిబాయి పూలే ఒక ధ్రువతార అన్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంచిపెట్టారు అనంతరం అరిలోవలో విద్యార్థిని, విద్యార్థులకు కోటాన రామ చేతుల మీదగా పుస్తకాలు పంపిణీ చేశారు.

# ఆర్టీసీ బస్సు డీ కొని స్కూటరిస్ట్ మృతి




కంచరపాలెం: తాటిచెట్లపాలెం జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు డీ కొని స్కూటరిస్ట్ మ ృతి ఘటన శనివారం ఉదయం చేటుచేసుకుంది . ప్రమాదానికి సంబందించి కంచరపాలెం ట్రాఫిక్ పోలీసు లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . విజయనగరం జిల్లా కొత్తూరు కు చెందిన బొగత రామక ృష్ణ ( 28 ) పోర్ట్ లో సెక్యూరిటీ గార్డ్ గా విదులు నిర్వహిస్తున్నాడు . విధులకు హాజరైందుకు శనివారం ఉదయం 9 గంటల సమయంలో తాటిచెట్లపాలెం సిగ్నల్ పాయింట్ దాటుకొని బిర్లా కూడలి వైపుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న రామక ృష్ణ రహదారిపై ఉన్న మరో ద్విచక్రవాహనాన్ని డి కున్నాడు .ఈక్రమంలో తనవాహనం అదుపుతప్పడంతో రామక ృష్ణ ఒక్క సారిగా రహదారిపై పడిపోయాడు . అప్పటికే అటుగా కూర్మనపాలెం వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతడిపై దూసుకుపోయింది . ఈప్రమాదంలో అతడి తలకు తీవ్రగాయాలు కావడంతో రామక ృష్ణ అక్కడికక్కడే మ ృతి చెందాడు ....

**హెల్మెంట్ బెల్ట్ దరించి వుంటే ప్రాణ నష్టం జరిగేదికాదు**

ప్రమాదం జరిగిన సమయంలో మ ృతుడు రామక ృష్ణ హెల్మెంట్ దరించి వున్నాడు . అయితే హెల్మెంట్ ధరించిన రామక ృష్ణ హెల్మెంట్ కు ఉన్న బిల్ట్ లాకు చేయకపోవడంతో ప్రమాదసమయంలో హెల్మెంట్ రహదారిపై పడిపోయిందని హెల్మెంట్ కు ఉన్న బిల్ట్ లాక్ చేసి వున్నట్టే ప్రాణాలు పోయివుండేవి కావని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసారు.

# ఎస్సీఎస్టీ ల భూసమస్యలను వేగంగా పరిష్కరించాలి

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. కారెం శివాజీ




విశాఖపట్నం : ఎస్సీ ఎస్టీలకు చెందిన భూమి సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ డాక్టర్ కారెం శివాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం ప్రభుత్వ సర్క్యూట్ హౌస్ లో ఆయన జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ తో కలిసి జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ లకు చెందిన భూమి సమస్యలపై అధికారులతో సమీక్షించారు. షెడ్యూల్డ్ కులాల వారు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి ఉంటారని, వారి అమాయకత్వం కారణంగా వారిని కొంతమంది మోసం చేస్తూ ఉంటారని గమనించాలన్నారు. న్యాయపరంగా వారికి చెందిన భూములు, సంక్రమించిన ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తించాలన్నారు. ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా వారికి తగిన సమయంలో న్యాయం చేయాలన్నారు. జిల్లా కలెక్టరు వినయ్ చంద్ మాట్లాడుతూ ఎప్పుడైనా సకాలంలో న్యాయం చేయకపోతే వారికి అన్యాయం చేసినట్లే అవుతుంది అన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల తాసిల్దారు ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలని ఆదేశించారు. వారిని మోసం చేస్తూ నకిలీ రికార్డులను తయారు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

వారి భూములకు సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. తరువాత గాజువాక కు చెందిన పైడితల్లి, మాటూరి లక్ష్మి, ఆశాలత లకు చెందిన ఫిర్యాదులపై విచారణ జరిపారు. వారి వద్ద ఉన్న భూమి రికార్డులను పరిశీలించి కమిషన్ ఇదివరలో ఇచ్చిన ఆదేశాలను వేగంగా అమలు చేసి తక్షణం వారికి న్యాయం చేయాల్సిందిగా ఆర్డీవో, తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం జిల్లా నుండి వచ్చిన ఎస్సీ ఎస్టీలు తమ సమస్యలపై కమిషన్ కు వినతి పత్రాలు సమర్పించారు.

ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు శివేరి అబ్రహం, జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి, డి ఆర్ వో ఎం శ్రీదేవి, ఆర్డిఓ పెంచల కిషోర్, గాజువాక తాసిల్దార్ చిన్ని కృష్ణ, విశాఖ అర్బన్ తాసిల్దార్ కె. జ్ఞాన వేణి తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు జ్ఞాన ప్రవాహ వేదికలు కావాలి

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



విశాఖపట్నం : సదస్సులు నూతన జ్ఞానాన్ని అందించే వేదికలుగా నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం తన కార్యాలయంలో ఇండియన్ జియోటెక్నిలక్ కాన్ఫరెన్స్ 2020 సదస్సు బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులకు ఏయూ వేదిక కావడం గర్వకారణమన్నారు. డిసెంబరు 17-19 తేదీలలో ఏయూ వేదికగా ఈ అంతర్జాతీయ సదస్సు జరగనుంది. డెవలప్‌మెంట్స్ ఇన్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ఫర్ సస్టైనబుల్ టుమారో అంశంపై సదస్సును నిర్వహిస్తున్నారు. సదస్సును ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ విశాఖ ప్రాంతీయ కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి,ఆచార్య ప్రవీణ్, ఆచార్య అబ్బులు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. VSKP-ELG-TL-AC-19-20-WC-2, తేదీ. 24.12.2019

**పని పేరు:** విశాఖపట్నం కోచింగ్ డిపో వద్ద RMPU టైపు సెల్ఫ్ జనరేటెడ్ ఎసి కోచ్‌లు నందలి కంట్రోల్ పేనల్‌తోపాటు రూఫ్ మౌంటెడ్ ఎసి ప్యాకేజ్ యూనిట్స్ కొరకు 12 నెలలు కాలంనకు సమగ్ర వార్షిక నిర్వహణ కాంట్రాక్టు.

**టెండరు విలువ:** ₹ 83,13,923.00, బయానా: ₹ 1,66,300.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.

(2) టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-19-20-WC-13, తేదీ. 30.12.2019

**పని పేరు:** సీనియర్ సెక్షన్ ఇంజనీరు/ కోరాపుట్, జగదల్‌పూర్ & కిరండుల్ వారి పరిధిలో కోరాపుట్, జైపూర్, శృంగవరపు కోట, అరకు, జగదల్‌పూర్, దంతేవాడ యొక్క పంపు హౌస్‌లు వద్ద పంపు సెట్లు మరియు అనుబంధ DG సెట్లు ఆపరేషన్.

**టెండరు విలువ:** ₹ 44,73,720.00, బయానా: ₹ 89,500.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-, పని పూర్తి చేయు కాలం: 2 సంవత్సరాలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (వ.నెం. 1 కొరకు) 28.01.2020న 1500 గంటలకు, (వ.నెం. 2 కొరకు) 28.01.2020న 1330 గంటలకు, **టెండరు తెరచు తేదీ మరియు సమయం:** (రెండు టెండర్లకు) 28.01.2020న 1600 గంటలకు

పూర్తి వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

ఏదైనా సవరణ జారీ చేయబడినదేయో తెలుసుకొనుటకు టెండరుదారులు వెబ్‌సైట్‌ను గమనించవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G) వాల్తేరు

PR-627/K/19-20


# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్




విశాఖపట్నం : పర్యావరణ పరిరక్షణ ప్రతివ్యక్తి బాధ్యత అని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న పర్యావరణ శాస్త్రంలో రిఫ్రెషర్ కోర్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన జీవనంలో భాగం కావాలన్నారు. విభిన్న శాస్త్రాలకు అవినాభావ సంబంధం కలిగి ఉందన్నారు. అధ్యాపకులు నేర్చుకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు అందించడం ఎంతో అవసరమన్నారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ విభిన్న రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులకు పర్యావరణ శాస్త్రంలో నిపుణులతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడంలో యువత ముఖ్య భూమిక పోషిస్తోందన్నారు. విద్యార్థులకు పర్యావరణ చైతన్యం పెంపొందించే దిశగా ఆచార్యులు పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం సమన్వయకర్తలు డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, డాక్టర్ లక్ష్మీ నారాయణ, కేంద్రం సహాయ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదిరతులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### దవాఖానలో దారుణం...

రాజస్థాన్‌లోని కోటా జిల్లాలోని జేకే దవాఖానలో నెల రోజులలోనే దాదాపు వంద మంది మరణించడం దిగ్భ్రాంతికరం. ఈ ఒక్క నెల, లేదా ఈ ఏడాది మాత్రమే కాదు, గత ఐదారేండ్లుగా ఈ దవాఖానలో ఏటా దాదాపు వెయ్యిమంది మరణిస్తున్నారనేది బాధాకరమైన వాస్తవం. వైద్యుల నిర్లక్ష్యం వల్ల కాకుండా వసతుల లోపం వల్లనే మరణాలు సంభవించినట్టు ప్రభుత్వం నియమించిన కమిటీ నిర్ధారించింది. ఎక్కువమంది శిశువులు చలికి తట్టుకోలేక మరణించారనేది తెలిసినప్పుడు మరింత బాధ కలుగుతుంది. జేకే దవాఖాన మరణాలు రెండు మూడేండ్ల కిందట ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో శిశు మరణాలను గుర్తుకుతెస్తున్నాయి. గోరఖ్‌పూర్‌లోని బీఆర్‌డీ వైద్య కళాశాలలో ఆక్సిజన్ వసతి లేకపోవడం వల్ల ఐదు రోజుల్లోనే 72 మంది పిల్లలు మరణించారు. ఇదే దవాఖానలో ఏడాదికాలంలో వెయ్యిమంది బాలలు ప్రాణాలు కోల్పోయినట్టు వెల్లడైంది. ఉత్తర ప్రదేశ్ కానీ, రాజస్థాన్ కానీ రాష్ట్రమేదైనా ప్రభుత్వ దవాఖానల్లో దుస్థితికి అద్దం పడుతున్నాయి. గోరఖ్‌పూర్ విషాదం తర్వాత రాజకీయపక్షాలు అప్రమత్తమైతే ఇప్పుడు జేకే దవాఖాన విషాదం జరుగకపోయేది. కానీ రాజకీయ నాయకులు పరస్పరం బురద జల్లుకోవడమే తప్ప ప్రజా ప్రతినిధులుగా వైద్యరంగంలో పరిస్థితులను మార్చాలన్న తమ బాధ్యతను గుర్తించడం లేదు.

గత నెలలో ఈ మరణాల వార్త సంచలనం సృష్టించినప్పుడు, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బృందం జేకే దవాఖానను సందర్శించింది. కిటికీ తలుపులు పగిలిపోయి ఉన్నాయనీ, ఆవరణలో పందులు తిరుగుతున్నాయనీ, సిబ్బందికి తీవ్ర కొరత ఉన్నదనీ వెల్లడించింది. డెబ్బయి శాతం వెచ్చదనపు యంత్రాలు పనిచేయడం లేదనీ, నర్సుల సంఖ్య కూడా తక్కువగా ఉన్నద నీ, ఆక్సిజన్ గొట్టం లేదని తమ నివేదికలో వివరించింది. శిశు మరణాలకు అలక్ష్యం కారణం కాదనీ, తగిన వసతులు లేవని స్పష్టం చేసింది. ఈ దవాఖానలో గత ఆరేండ్ల వివరాలు చూస్తే అటూఇటుగా ప్రతి ఏటా వెయ్యిమంది మరణిస్తున్నారు. దేశవ్యాప్తంగా వైద్యం పట్ల అనుసరిస్తున్న విధానాల వల్ల తలెత్తిన సమస్య ఇది. శిశువులకు సాధారణ అనారోగ్యం ఏర్పడితే, దగ్గరిలోని ప్రాథమిక చికిత్సా కేంద్రాలలో చేర్చుకోవా లె. కానీ ఈ ప్రాథమిక చికిత్సా కేంద్రాలను నిర్ల క్ష్యం చేయడం వల్ల కోటాలోని ఈ జేకే పెద్ద దవాఖానకు రోగులను తీసుకువస్తున్నారు. దరిదాపు ల్లో ఈ స్థాయి దవాఖాన లేకపోవడం వల్ల సమీపంలోని మధ్యప్రదేశ్ ప్రాంతాల నుంచి కూడా రోగులను తీసుకువస్తున్నారని అంటున్నారు. జేకే దవాఖాన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రాతినిధ్యం వహిస్తున్న కోట- బుంది పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. దవాఖాన లో మరణాల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య పరికరాలు, తగినంత స్థలం లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. మొత్తం జేకే దవాఖానను ఆధునీకరించాలె. నలభై ఎనిమిది గంటల్లోనే ఎంతో మంది మరణించారు. రాష్ట్ర ప్రభుత్వం సున్నితంగా వ్యవహరించాలె, వెంటనే చర్యలు తీసుకోవాలె అని సూచించారు. ఓం బిర్లా దవాఖానలోని పరిస్థితులను బాగానే గ్రహించారు. కానీ ఆయన లోక్‌సభలో సాధారణ సభ్యుడు కాదు. స్పీకర్ స్థాయిలో ఉన్న వ్యక్తి కనుక కొంచెం తన పరిధిని విస్తరించుకొని దేశంలోని దవాఖానల పరిస్థితి తెలుసుకోవడానికి ఆసక్తి చూపితే బాగుంటుంది. ప్రపంచవ్యాప్తంగా అంటువ్యాధుల వల్ల సగటున లక్ష మందిలో 178 మంది మరణిస్తుంటే, మన దేశంలో సగటున 253 మంది ప్రాణాలు విడుస్తున్నారు. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కన్నా మన దేశ పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని ఓసీఈడీ అధ్యయనంలో వెల్లడైంది. సగటు ఆయుర్ధాయంలో కూడా మన పొరుగుదేశాల కన్నా వెనుకబడి ఉన్నాం. మరోవైపు నీతి ఆయోగ్ మాత్రం ప్రభుత్వ నిధుల కన్నా, ప్రైవేటు వైద్యం, బీమా రంగాలను బలోపేతం చేయాలని సూచిస్తున్నది. క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులు మనదేశంలోనే ఎక్కువగా ఉన్నారు. బాలింత మరణాలు కూడా మన దగ్గరనే ఎక్కువగా ఉన్నాయి. శిశు మరణాలు కూడా ఎక్కువే. జేకే దవాఖాన దేశవ్యాప్తంగా ఉన్న దవాఖానల పరిస్థితికి మచ్చుతునక. బడ్జెట్‌లో కేటాయింపే తక్కువగా ఉన్నప్పుడు ఇక చికిత్సా వసతులు ఎట్లా ఏర్పడుతాయి! గ్రామీణ పేదలు వెళ్ళే దవాఖానల్లో వసతులుండవు, వైద్యులు ఉం డరు, మందులుండవు, పరీక్షా పరికరాలు ఉండవు. విద్యుత్, నీటి సౌకర్యాలుండవు, పరిశుభ్రతా ఉండదు. దీంతో ప్రైవేటు దవాఖానలకు వెళ్ళక తప్పడం లేదు. 25 వేల మందికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలె. కానీ మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలలో 45 వేల నుంచి 76 వేల మందికి ఒకటి లెక్కన ఈ కేంద్రాలున్నాయి. ఇక రాజస్థాన్‌లో జనాభా పలుచగా విస్తరించి ఉండేచోట్ల, గిరిజన ప్రాంతాలలో ఉండే పేదలకు అనారోగ్యం ఏర్పడితే వైద్యం లభించడం కష్టం. పేదవారు అనారోగ్యం వల్ల అప్పుల పాలవుతున్నారనేది వాస్తవం.

## జనవరి 8 సమ్మె జయప్రదం కోసం ప్రజానాట్యమండలి ప్రచారం



పెద్దాపురం : జనవరి 8 వ తేదీన జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం కార్మిక వర్గానికి అండగా కళాకారులు గళం విప్పారు. జనవరి 8 సమ్మె పిలు స్తుందిరా.. కార్మిక సంఘాలన్ని కదిలినాయిరా అంటూ సమ్మె గీతాలను ఆలపిస్తూ ప్రచారం నిర్వహించారు. మెయిన్ రోడ్ వినాయకుడి గుడి సెంటర్, సినిమా సెంటర్, పెట్రోల్ బంక్ సెంటర్ లో గీతాలను ఆలపించి కార్మికులను సమ్మెల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి దారపురెడ్డి కృష్ణ, సిఐటియు నాయకులు డి.క్రాంతి కుమార్ లు మాట్లాడారు. ఎక్కడ కార్మికులు కష్టాలు లేకుండా జీవించగలుగుతారో అక్కడ ప్రజలంతా బాగుంటారని అన్నారు. ప్రజా కళలు పరిరక్షణో కార్మిక వర్గం ప్రధాన భూమిక పోషించిందని అన్నారు. ఎప్పుడూ ప్రజా కళలు కార్మికులకు తోడుగా నీడగా నిలబడ్డాయని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజల జీవితాలను నాశనం చేయడానికి సిద్దపడిందని అన్నారు. 44గా ఉన్న కార్మిక సంఘాలను 4 కోడ్ లుగా మార్చేయాలని ప్రభుత్వం ప్రయత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. నేడు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే జీతాలు మాత్రం కదలడం లేదని అన్నారు. కార్మికుల జీతాలు పెరిగితేనే వ్యాపారాలు బాగుం టాయని, అందు వల్ల కార్మికుల సమ్మెకు ప్రజానీకం అంతా సహకరించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ, నాయకులు ఆర్.వీర్రాజు, ఎమ్.రా ంబాబు, అప్పన్న, ఎన్.రవిచంద్ర, సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, ఎన్.నరసింహ మూర్తి, నీలపాల సూరిబాబు, యాసలపు రమేష్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయ కులు గడపా వీరబాబు, జాజిమొగ్గల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంభేరుపురంలో వైభవంగా నృసింహస్వామి తిరువీధి ఉత్సవం



అంభేరుపురం ముత్యమాంబ అమ్మవారి ఆలయం వద్ద తాడిపెద్దు సేవ చేస్తున్న దృశ్యం

చోడవరం : మండలంలోని అంభేరుపురం గ్రామంలో శ్రీ వరాహలక్ష్మినృసింహస్వామి వారి తిరువీధి ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ మన్నారాయణ పీఠం మాల ధారులు, గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.స్థానిక రామాలయం స్వామి వారి పీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం తాడిపెద్దు సేవ, స్థానిక మహిళా బృందంచే కోళాటం, శ్రీ మన్నారయణ మాలధారులచే భక్తి భజన పాటలతో ముత్య మాంబ అమ్మవారి ఆలయం, ప్రధాన రహదారి, గ్రామం లోని పురవీధులలో తిరువీధి ఉత్సవం ఘనంగా నిర్వ హించారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంభేరుపురం, గోవాడ, గజపతినగరం, నర్సాపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి సాయం అందజేత



నర్సీపట్నం : ఎడమ కాలు ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న నర్సీపట్నం 23వ వార్డుకి చెందిన పెదిరెడ్ల లక్ష్మి చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.50 లక్షల మంజూరు పత్రాన్ని శనివారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, మాజీ కౌన్సి లర్లు తమరాన అప్పల నాయుడు, బోడపాటి సుబ్బలక్ష్మి, నాయకులు ఎల్లేటి శ్రీనివాసరావు, వీరబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరు గొల్లు రాజుబాబు, ఆది, 8, 9 వార్డుల వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ స్ధానాలకు రిజర్వేషన్ల ఖరారు

కోటవురట్ల : కోటవురట్ల మండలంలో ఉన్న 16 ఎంపిటిసి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయని ఎంపిడిఒ సువర్ణరాజు తెలిపారు.

ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కులాల వారీగా ఓటర్ల జనాభా ఆధారంగా చేసుకొని రిజర్వేషన్లు కేటాయించారన్నారు.

పాములవాక జనరల్ మహిళ, బోడపాలెం జనరల్, బికెపల్లి ఎస్సీ, అన్నవరం జనరల్ మహిళ, సుంకపూర్ జనరల్ మహిళ, తంగేడు జనరల్, కోటవురట్ల-1, 2లు బిసి, పి.కొత్తపల్లి జనరల్, కొడవటిపూడి జనరల్, కె.వెంకటాపురం ఎస్సీ మహిళ, లింగాపురం జనరల్ మహిళ, కైలాసపట్నం బిసి, రాజుపేట బిసి మహిళ, చౌడువాడ బిసి మహిళ, పందూరు జనరల్ మహిళకు కేటాయిం చారన్నారు.

## కవి సమయం

### 'స్వర్ణ మందిరం'

సిరపూదుల చిన్నది
భలే, భలే గున్నది రంజుభలేగున్నది
అదినా ఇంటి పేరు అన్నది
స్వర్ణ మంజిరినన్నది
సోకు మీద ఉన్నది
స్వర్ణ మందిరం లాంటి
బ్యాడీ బిల్డింగ్ ఉన్న దానినన్నది
నా కనురెప్పలు ఆర్పనివ్వకుండ ఉన్నది
అయస్కాంతనన్నది
స్వర్ణమంతా ఉన్నది
నా స్వర్ణ మందిరంలో అన్నది ...॥సిర॥
గజ్జెలు కట్టింది గల, గల లు మ్రోగిస్తున్నది
నర్తకినన్నది - నాట్యమాడుచున్నది
దాహం - దాహం గున్నదంటేను
గుటకలు వేస్తున్నావు
నీ దాహం తీరుస్తానన్నది
జాప్యం చేస్తేను పై అంతస్తుకు ఎక్కుతానన్నను
స్వర్గ సీమ తారలల్లా!
నాలానే తల్క్ - తల్క్‌నుంటరు
పై రుచులకు ఎగబాకరనేల
వాళ్లు అదే పనిలో ఉంటరు
బిజీ - బిజీగ ఉంటరు
కాల్‌షీట్ ఉన్నదా అన్నది ...॥సిర॥
ఆ, కట్టె, ఆ, కట్టు చీరనిండా పువ్వులే;
ఏ పువ్వుని ముద్దెట్టాలో తెలియకున్నది
గగన కుసుమమై మెరియాడుచున్నది
జ్యూవెల్లరీ షాపులల్లా! దీని ముందు
భళాదూర్ అన్నవి
ఆ, చూపుల్లో - కైపులు
ఆ, ఒంపుల్లో - సోంపులు
ఆ, గెంతుల్లో - తకదినలు
తల్చుకుంటే - తనివి తీర్చుకోవాలని ఉన్నది ...॥సిర॥

...కవితా రచన
యల్.సిద్ధూ

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : దశమి రా.12.25; అశ్వని ఉ.10.38; ఉ.శే.వ.8.00వ; రా.వ.8.54ల 10.37.

ఆదివారం 05-01-2020

a **మేషం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : కొంతమంది సూటిపోటి మాటలు పడ టం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు.సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజి స్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. c **మిథునం** : మీరు చేసే పను లకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యు లకు బహుమతులను అందజేస్తారు. d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహుమతులను అందజేస్తారు. మీలోని శక్తి సామ ర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు , లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యో గస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అను కూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరు ద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. i **ధనుస్సు** :వ్యాపా రాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించ˘కండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యం తరరాలెదుర్కోవలసి వస్తుంది. k **కుంభం** : చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

# సన్మార్గమే నిర్దేశం కావాలి


## సంకీర్తన



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపిం చువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథా లుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయన వాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.



రోజుకి రూ. 25/- Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

గొలుగొండ : మండలంలో ఎంపిటిసి స్థానాలకు రిజర్వేషన్ ఖరారయ్యాయి. ఎంపిపి ఎస్టీ, జెడ్పీటీసీ జనరల్‌కు ఖరారు చేశారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.1205/2019 in O.S. 1054/2013**

Between:
1. Molleti Jyothi ...Petitioners/Plaintiffs
And
1.Y.Yernajirao, Alise Babu. and others ...Respondents

1).Molleti Parvathi, w/o late Pandurangarao, Hindu, aged 60 years, Door No. 11-22-9/1/1/ Ramakrishna nagar, Goplapatnam, Visakhapatnam.-27.
2).Molleti Swathi D/o late Pandurangarao,Hindu, aged 40 years, Door No. 11-22-9/1/1/ Ramakrishna nagar, Goplapatnam, Visakhapatnam.-27.
3).Molleti Rajeswari D/o late Pandurangarao,Hindu, aged 37 years, Door No. 11-22-9/1/1/ Ramakrishna nagar, Goplapatnam, Visakhapatnam-27.
4).Molleti Praveen, S/o late Pandurangarao,Hindu, aged 60 years, Door No. 11-22-9/1/1/ Ramakrishna nagar, Goplapatnam, Visakhapatnam. 27.
5).Malla Sriramulu son of late Jaganandharao Hindu, Aged 60 years, Near Bhagt Singh Nagar, DurgaNagar, Kotta palem, Gopalapatnam, Visakhapatnam-530027.
6). Malla Bhanu Teja S/oSriramulu Hindu, Aged 31 years, Near Bhagt Singh Nagar, DurgaNagar, Kotta palem, Gopalapatnam, Visakhapatnam-530027.
7).Malla Navaneeth Hindu Sriramulu son of late Jaganandharao Hindu, Aged 29 years, Near Bhagt Singh Nagar, DurgaNagar, Kottapalem, Gopalapatnam, Visakhapatnam-530027.

**NOTICE**

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **28-01-2020** for your appearance, on that day you are personally or through Advocate shall attend before the Honorable court of the In the honourable court of the principal senior civil judge AT VISAKHAPATNAM at **10.30 A.M.** Senior civil Judge court Failing which the matter will be heard and determined in your absence Defendant summons as per LAW. Address for service:

**Smt. Konathala Jaya**
**Sri. K.Premananda Rao**
**Sri. Anil Babu K.R.**
**Advocates**
**Visakhapatnam.**

# స్టడీ మెటీరియల్ వితరణ



యస్.రాయవరం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపేట, యలమంచిలి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, 2020ను పురస్కరించుకొని విశాఖపట్నం జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్ వారు ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ ను స్థానిక 13వ వార్డు ఇన్‌ఛార్జి, ఎక్స్ సర్పంచ్ దూది నరసింహమూర్తి పాఠశాల లోని పేద విద్యార్థిని, విద్యా ర్థులకు ఈ స్టడీ మెటీరియల్ ను వితరణ చేశారు. విద్యార్థులు చదువుకునేందుకు ఈ సామగ్రిని అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఆర్.వి. అప్పారావు దాతను కొనియాడారు. ఉపాధ్యాయులు అందరూ అభినందించారు.

## కరాటే క్రీడాకారులకు
# టీషర్ట్స్, కిట్స్ పంపిణీ

విశాఖపట్నం : జాతీయ స్థాయి కరాటే పోటీలకు వెళుతున్న ఆంధ్రక్రీడాకారులను అభినందిస్తూ వారికి టీ షర్ట్స్ కిట్స్ లను మా కెన్యూ రియో కరాటే డూ అసోసియేషన్ తరుపున కె.సుమన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణంరెడ్డి నర్సింగరావు పంపిణి చేశారు. శనివారం గాజువాక లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జరిగె జాతీయ స్థాయి కరాటే పోటీలలో మన రాష్ట్రం నుంచి 63 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని,వారు బంగారు పథకాలను సాధించి రాష్ట్రానికి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్లు మోదినాయుడు, ధనుజయ తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్.నాగాపురంలో
# అమ్మఒడి వారోత్సవాలు



గొలుగొండ : గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురంలో శనివారం అమ్మఒడి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు యలమంచిలి రఘు మాట్లాడుతూ ప్రతీ పిల్ల వాడు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకం ప్రవేశపెట్టారన్నారు. దీని ద్వారా ప్రతీ ఏటా తల్లి ఖాతాలో రూ.15వేలు జమా చేస్తారన్నారు. ఏఈ కార్యక్రమంలో నాయకులు వరహాలు, స్కూల్ కమిటీ చైర్మన్ వాసం లోవరాజు, సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్త కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయకపోతే
# పోరాటం ఉధృతం చేస్తాం

ఏపీటీయూసీ మాజీ అధ్యక్షులు మళ్ల మాధవరావు



గోవాడ ఫ్యాక్టరీ కొత్త కాంట్రాక్టు కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న ఏ.పి.టి.యు.సీ నాయకులు

చోడవరం : గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కొత్త కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని విశాఖ స్టీల్ ప్లాంట్ ఏ.పి.టి.యు.సి, మాజీ అధ్యక్షులు మళ్ల మాధవరావు అన్నారు. ఫ్యాక్టరీ గేటువద్ద గత 15 రోజులుగా నిరసన చేపడుతున్న కొత్త కాంట్రాక్టు కార్మికులకు చోడవరం జనసేనాపార్టీ నాయకులు జెర్రిపోతుల నానాజీతో కలసి సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు పనిచేసిన కాలంలో పి.ఎఫ్ రెండు వాటాలు కార్మికులే కట్టడం అన్యాయమన్నారు. అలాగే క్రషింగ్ ప్రారంభమై వారాలు గడుస్తున్నా కొత్త కాంట్రాక్టు కార్మికులను విధులలోకి తీసుకోకపోవడం దారుణమని, తమ సమస్యలు పరిష్కరించాలని వంటావార్పు, శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన యాజమాన్యం, ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం తగదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి చెరకు రైతు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మేకా సత్యనారాయణ, వేచలపు కాసుబాబు, జి.నూకునాయుడు, కొత్త కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## గోవాడ వెంకటేశ్వర ఆలయంలో
# ఉత్తరద్వార దర్శనంకు ఏర్పాట్లు

చోడవరం : ఈ నెల 6 సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు గోవాడ షుగర్ ఫ్యాక్టరీఆవరణలో గల వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి తిరువెంగళాఛార్యులు (జి.టి.ఆఛార్యులు) తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి శ్రీ దేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం కల్పించడం జరుగుతుందని, భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి తరించాలని కోరారు. చోడవరం కోపరేటివ్ కోలనీల గల ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శాంతారామాఛార్యులు తెలిపారు.

## కీ.శే. మల్లిడి సత్యవతమ్మ జ్ఞాపకార్థం
# పలు ఆశ్రమాలలో దుప్పట్లు, చీరలు, స్వీట్లు పంపిణీ







విశాఖపట్నం : కీ.శే.మల్లిడి సత్యవతి జ్ఞాపకార్థం సద్గురు సేవాశ్రమము, ఉచిత వృద్ధుల ఆశ్రమము, రామయోగి అగ్రహారంలో పురుషులకు పంచెలు, మహిళలకు చీరలు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా అనాథ ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, స్వీట్లు పంచిపెట్టి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# భవిత సెంటర్‌లో ప్రపంచ బెయిలీ దినోత్సవం



భీమునిపట్నం: స్థానిక మండల ప్రజాపరిషత్ ఆవరణలో భవిత సెంటర్ లో ప్రపంచ బెయిలీ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిని కే బాలమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా అభి మాట్లాడుతూ అందులు ఇప్పుడు అన్ని రంగా ల్లోనూ ముందుకు దూసుకు వస్తున్నా రని వారికి బెయిలీ లిపి ఉండటంవల్ల ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఐఇ ఆర్ టి కుమారి మాట్లాడుతూ లూయిా బ్రెయిలీ తన 4 వ ఏటనే ప్రమాద వశాత్తు తన రెండు కళ్ళను కోల్పోయాడని ఎన్నో అవరోధాలు ఎదుర్కొని చదువుకున్నారని తనలా ఎవరు బాధపడకూడదని 1851లో ఆరు చుక్కలతో ప్రత్యేక లిపిని తయారు చేశాడని 1952 లో అతను మరణించిన తర్వాత ఆ లిపిని అమలులోకి వచ్చిందని అప్పటినుండి ఇప్పటివరకు అందులకు ప్రత్యేక వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన దివ్యంగులకు బహుమతులు అందజేసి ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయురాలు కెజియా కుమారి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



27వ వార్డులో అంగన్వాడి సెంటర్‌లో ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం పిల్లల కోసం జివియంసి కొళాయి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కుసుమ, నరేష్, శ్రీదేవి 27వ వార్డు టీడీపీ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# నవోదయ అడ్మిషన్ ఎంట్రన్స్ టెస్ట్



పరవాడ: యంగ్ మెన్ అస్సోసియేషన్ వారి ఆధ్వర్యంలో నవోదయ అడ్మిషన్ ఎంట్రన్స్ టెస్ట్ కు ప్రిపేర్ అయిన బాల బాలికలకు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం వారికి "నవోదయ టాలెంట్ టెస్ట్" నేడు పరవాడ గ్రామములో వున్న స్థానిక ప్రాథమిక పాఠశాల యందు ఉదయము 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడును అని యంగ్ మెన్స్ అసోసియేషన్ సభ్యులు చుక్కరవికుమార్ తెలిపారు. "నవోదయ టాలెంట్ టెస్ట్"లో పాల్గొనబోయే విద్యార్థిని విద్యార్థులు నేడు ఉదయం 09.00 గంటల నుండి 10.00 గంటల మధ్య పరవాడ ప్రాథమిక పాఠశాల వద్దకు వచ్చి ఎన్రోల్ చేసుకోవాలిఅని తెలిపారు.ఈయొక్క అవకాశాన్ని బాలబాలికలు సద్వినియోగము చేసుకోవాలనీ రవికుమార్ కోరారు.

## డంపింగ్ యార్డ్ అపరిశుభ్రత పై
## ఎన్ఆర్ కాంగ్రెస్ నాయకులు నిరసన

యానాం : స్థానిక కనకాల పేట డంపింగ్ యార్డు అపరిశుభ్రత పై శనివారం యానాం ఎన్ ఆర్ కాంగ్రెస్ నాయకులు ప్రెసిడెంట్ మల్లాడి సామ్యూల్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డు దగ్గర నిరసనలు వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
## మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ శ్రేణులు సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక గవరపాలెం పీలా క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వీరు మాట్లాడుతూ గత టీడీపీ హాయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలను గుర్తుచేయాలని అన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ సాగిస్తున్న అరాచక పాలన పట్ల ప్రజలు విసుకు చెంది ఉన్నారని, వారు అందరిని సమాయత్తం చేసి, టీపీపీ గెలుపుకు సహకరించేలా చూడాలన్నారు. ఎన్నికలు ముగిసే వరకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు డాక్టర్ నారాయణరావు, కొణతాల శ్రీను, శెట్టి వెంకటరమణ, నంబారు శ్రీను, వేగి గోపి, గంగిరెడ్ల గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# 6న స్కిల్ కనెక్ట్ డ్రైవ్

నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా విశాఖపట్నం ఎస్వీ విపివిఎంసి డిగ్రీ కళాశాలలో ఈ నెల 6న స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి.చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సేల్స్, మార్కెటింగ్ ఉద్యోగాల కోసం స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని అడ్మిట్ కార్డుతో హాజరు కావాలని సూచించారు.

మరెన్ని వివరాలకు 9959377669, 18004252422, 6301046329 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే
## జయంతి వేడుకలు



అచ్యుతాపురం : పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ మహిళా విభాగం ఆద్వర్యంలో శనివారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ క ృష్ణనంద్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం యుటిఎఫ్ జిల్లా ఉపాధక్షురాలు వి శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళా విద్యపట్ల సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేసిన మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండలశాఖ గౌరవాధ్యక్షులు శివానందం, అద్యక్షులు ఎన్ శ్రీనివాసురాజు, మహిళా విభాగం కన్వీనర్ సుభాషిణిదేవి సూర్యలక్ష్మి, విజయలక్ష్మి, జి.ఎస్.ప్రకాష్, కన్వీనర్ సుభాషిణిదేవి, కృష్ణవేణి, చంద్రకుమారి, పాఠశాల ఉపాధ్యాయినిలు , విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా మోషేరావు ప్రథమ వర్ధంతి వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం దళితుల ఆశాజ్యోతి సరమర్ల.మోషే రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం యొక్క సంతాప సభ వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసారు.ముందుగా వీరు మోషేరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంతాప సభ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ఆయనను ఉద్దేశించి మాట్లాడడం జజరిగింది.ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా మాట్లాడుతూ దివంగత మోషేరావు జర్నలిస్టుగా పనిచేసి ట్రైబల్ ఏరియాలో కూడా కొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించిన వ్యక్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు సరమర్ల.సత్య జ్యోతి వెలిగించి తన తండ్రికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి. అప్పారావు,బొబ్బరాడ. సత్యవరప్రసాద్,తాడి. సత్యనారాయణ,దడాల. సతీష్,మెరపల. చంద్రరావు, బొబ్బిలి.వెంకన్న,కొండి.ప్రకాష్, దారా.వెంకటరమణ, గుల్లా. దాసు,సరమర్ల.డేవిడ్ రాజ్, సరమర్ల.సిద్ధార్థ,తాటిపాక. కృష్ణ,ఆర్లె.సూరిబాబు, కొత్తపల్లి.శ్రీను,అల్లాడ. సూరిబాబు,పలివెల. కొండలరావు. తాటిపాక. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఆప్కో ఆరవ కేంద్రం ప్రారంభం

## - 30 శాతం రాయితీతో అమ్మకాలు



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కో తమ ప్రత్యేక షోరూమ్ను సీతమ్మధార లో గల వుడా కాంప్లెక్స్లో శనివారం ఉదయం ప్రారంభించారు. సంక్రాంతిని పురస్కరించుకొని 30శాతం ప్రత్యేక రాయితీతో చేనేత వస్త్రాల విక్రయం చేపడుతున్నట్లు ఆప్కో మేనేజర్ బి. విశ్వేశ్వర రావు తెలిపారు. ఈ స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథిగా హాజరైన సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి మాట్లాడుతూ వేల వెరైటీ లతో చేనేత వస్త్రాలను అందిస్తున్న ఆప్కో చేనేత కళాకారులను ప్రోత్సహిస్తున్నా ప్రత్యేక సంస్థగా ఆయన పేర్కొన్నారు ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కళాకారుల జీవితాల్లో వెలుగు రేఖల్ని నింపొచ్చుని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆప్కో వస్త్రాలకు ప్రజల్లో విశేష ఆదరణ ఉందని, చేనేత కార్మికులను ప్రోత్సహించడానికి ఏర్పాటైన ఈ ప్రదర్శనలో మగ్గంపై నేసిన పోచంపల్లి, ఇక్కత్ పట్టు, ప్యూర్ సిల్క్, నారాయణ పేట పట్టు, ఉప్పాడ పట్టు చీరలు ఇందులో 30 శాతం రాయితీపై విక్రయిస్తున్నామన్నారు. అదేవిధంగా కాటన్, మంగళగిరి, వేంకటగిరి జరీ చీరలు, పోచంపల్లి, చీరాల డ్రెస్ మెటీరియల్స్, పంచెలు, షర్టింగ్, కార్పెట్లు మొదలైనవన్నీ రాయితీలో లభిస్తాయని వివిధ వెరైటీలు లభ్యమయ్యే వస్త్రాలు కొన్ని 50 శాతం రాయితీ తో లభిస్తాయని పేర్కొన్నారు. అమెజాన్ అంతర్జాతీయ సంస్థ లో క్కూడా ఆన లైన్లో వున్నా య్యారు. ఈ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్‌పై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి




అనకాపల్లి : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి జనసేన అధ్యక్షుడుపై అవాక్కులు, చెవాక్కులు చేస్తున్నారని, పవన్‌పై విమర్శలు మాని రాష్ట్రంలో అభివృద్ధిపై బడుగు బలహీన వర్గాలకు మేలు చేసేందుకు అధికార పార్టీ దృష్టి పెట్టాలని యలమంచిలి జనసేన ఇన్‌ఛార్జి సుందరపు విజయ్‌కుమార్ ప్రభుత్వానికి సూచించారు. శనివారం స్థానిక జనసేన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో తమ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జగన్ అధికారంలోకి వస్తే ఏమవుతుందో చెప్పారని నేడు 2019 ఎన్నికల్లో గెలిచిన ఆ నాడు తమ నాయకుడు చెప్పిన విధంగానే ఆరు నెలల కాలంలో తిక మక పాలన చేస్తూ ప్రజలను గందర గోళానికి గురి చేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న విశాఖ ఎన్నడూ అభి వృద్ధిలో ఎవరిపై ఆధారపడ లేదని అభివృద్ధిలో విశాఖ సొంతంగానే నేటి వరకు అభివృద్ధి చెందుతూ వచ్చింద న్నారు. ఉత్త రాంధ్రలో అనేక సమస్యలు చేయాలన ఎకున్నారు. స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్‌కు పవన్‌పై విమర్శలు చేసే వయస్సు గాని, అర్హత గాని లేదని ఎద్దేవా చేసారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తన వ్యవహార శైలిని మార్చుకుని తనను ప్రజా ప్రతినిధులుగా చేసిన ప్రజల సమస్యల ను పరిష్కరించడంలో దృష్టి సారిం చాలని హితవు పలికారు.

రానున్న స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో చోడవరం ఇన్‌ఛార్జ్ రాజు, యాలం నూకరాజు, దూలం గోపి, మళ్ల శ్రీను, బర్నికాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చందు ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొణతాల జన్మదిన వేడుకలు



అనకాపల్లి : మాజీమంత్రి ఉత్తరాంధ్ర చర్చ వేదిక కొణతాల రామక ృష్ణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రులో కాంగ్రేగుల చందు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టీవీ ఆర్టిస్ట్ జబర్దస్త్ ఫేమ్ పేట రాపేటి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ నేత రైతు బాంధవుడు కొణతాల జన్మదిన వేడుకలు పాల్గొనడం ఆనందదాయకం. గత నేత వైయస్ రాజశేఖర్రెడ్డి ఆత్మీయుడు కొణతాల జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆయన అభిమానులు అయిన చందు మండల ని ప్రత్యేకంగా అభినందించారు. రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమాలు అళ్ల రామచంద్రరావు, పీ లా గొల్ల బాబు, ఆడారి రాజు, బొడ్డేడ కిరణ్, శివ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్పత్తిదారుల సంఘాలకు నా బోర్డు పూర్తి సహకారం

## - జిల్లా నా బోర్డ్ అభివృద్ధి మేనేజర్ శ్రీనివాసరావు



సబ్బవరం : రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు నా బోర్డు పూర్తి సహాయ సహకారాలు రైతులకు ఉంటుందని నా బోర్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కేంద్రంలోని స్థానిక సబ్బవరం జాగృతి బ్యాంకు సమావేశ కార్యాలయంలో గురు వారం సాయంత్రం వ్యవసాయ దారులతో రైతు ఉత్పత్తిదారుల సంఘాల డైరెక్టర్లతో రైతులతో స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా జాయింట్ లైబల్టీ గ్రూపుల అవస్యకత గురించి అవగాహన కార్యక్రమం స్థానిక జాగృతి మేనేజర్ కె.సుజాత అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నా బోర్డు మేనేజర్ శ్రీనివాస రావు ,ఎల్ డి ఎ, శ్రీనాథ్ ప్రసాద్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి తర్వాత జాగ ృతి సొసైటీ వార్షిక డైరిని ,జాగ ృతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నా బోర్డు మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో జె ఎల్ జి గ్రూపులను ఐదు మంది రైతు సభ్యులతో ఉమ్మడిగా పరస్పర అవగాహన కలిగి న వారితో ఏర్పాటు చేసుకొని ఈ గ్రూపులకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు ఎస్ హెచ్ జి వలె వీటిని కూడా నిర్వహించుకోవాలని రైతులకు తెలియజేశారు. వ్యవసాయ అధికారి .సత్యనారాయణ మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమం గురించి వివరిస్తూ రైతులకు ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారం గురించి వివరించారు. జాగ ృతి మేనేజర్ కే సుజాత మాట్లాడుతూ ప్రతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో 5000 తగ్గకుండా సభ్యత్వం, కనీసం ఐదు లక్షలు మూలధనం ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సుపల జాగృతి సీఈవో సుబ్రహ్మణ్యం, ప్రసాద్ జాగ ృతి సీఈవో కుమారి మౌక్తిక, ఏ ఈ ఓ బాలరాజు, మరియు 50 మంది రైతు ఉత్పత్తిదారుల సంఘాల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ పై అవగాహన

భీమునిపట్నం : స్వచ్ఛ సర్వేక్షన్ 2020 కార్యక్రమంలో భాగంగా ఎ ఎం జి స్కూల్, బర్మా కోలని లలో అవగాహన కలిపించారు. ఇందులో ప్రజలు మహిళా సంఘాలు స్థానికులు అందరికీ స్వచ్ఛ సర్వేక్షణ గురించి వివరించారు . ప్రత్యేకంగా తడి పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి ఇవ్వాలని, ఇంటివద్ద సేంద్రీయ ఎరువును తయారు చెసుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మరుగుదొడ్ల వినియోగం తదితర విషయాల గురించి అవగాహన కలిపించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ 2020లో జీవీఎంసిని ప్రథమ స్థానంలో నిలుపుటకు ప్రజలు అందరూ సహకరించాలని జోనల్ కమిషనర్ సి.హెచ్. గోవిందరావు కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ స్పెషల్ ఆఫీసర్ శంకర కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, వార్డు సెక్రటరీలు, వార్డు వాలంటీర్లు జోనల్ కార్యాలయం సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా హరేరామ హరేకృష్ణ ఏకాహం ప్రారంభం



విశాఖపట్నం : చెంగలరావు పేట ఘోశాల ఆసుపత్రి దరి శ్రీ కోదండరామ ఎలియాస్ శ్రీ సీతారామాలయం ప్రాంగణంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశిని స్వాగతిస్తూ రాగమయి సాంస్కృతిక సంగీత సంస్థవ్యవస్థాపకురాలు కందర్ప రాధ సారధ్యంలో దేవ స్థానం కార్యనిర్వాహణాధికారిణి ఎం.నీలిమ సహకారంతో శ్రీ సీతారామాలయంలో హరేరామ హరేరామ రామరామ హరేహరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే షోడశాక్షరి నామ ఏకాహం సాంప్రదాయ రీతిలో ఘనంగా ప్రారంభమైంది. హరేరామ షోడశాక్షరి నామఏకాహన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, వానపల్లి రవికుమార్, కందర్ప రాధ, గంటి అభినయలు ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ హరేరామ ఏకాహం లోక కళ్యాణానికి దోహద పడడమే గాక విశ్వ శ్రేయస్సు లభిస్తుందన్నారు. కందర్ప రాధ హరేరామ మహామంత్రాన్ని మధురంగా గానం చేయగా వీరితో పాటు శ్యామ్‌సుందర్, జి.విజయరాణి, కె.రంగనాథ్, ఎం.త్రినాధ రావు, వేణుగోపాలరావు, ఎం.మాధవరావులు వివిధ రాగాలలో సహకార గాత్రం చేసారు. సంస్థ అధ్యక్షురాలు కందర్ప రాధ సారధ్యంలో 24 గంటల పాటు ఏకాహం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎం.మాధవరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, గంటి అభినయ్, దేవస్థానం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 4వ తేదీ ఉదయం ప్రారంభమైన ఏకాహం 5వ తేదీ ఉదయం ముగుస్తుంది.

# ముక్కోటి ఏకాదశి టికెట్‌లు అమ్మకాలు ప్రారంభం

## సర్వం సిద్ధం చేసిన అధికారులు



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి 6 వ తేదీన జరగబోవు ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార ప్రత్యేక దర్శనం రూ.. 500/-లు టికెట్స్ కొండ పైన రాజగోపురం ప్రక్కన గల డొనేషన్ కౌంటర్ నందు, కొండ దిగువ బస్టాండ్ నందు, గోశాల పెట్రోలు బంక్ వద్ద, గోపాలపట్నం పెట్రోలు బంక్ వద్ద లభించును. అని దేవస్థానం అధికారులు తెలియజేశారు ఉత్సవానికి సంబంధించి వేదికను ప్రత్యేక క్యూ లైన్లు భక్తులకు ఎండ తగలకుండా షామియానాలు సర్వం సిద్ధం చేశారు

# జనవరి 8 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



అచ్యుతాపురం : జనవరి 8 దేశవ్యాప్త సమ్మెలో గ్రామీణ బంద్‌ను జయ ప్రదం చేయాలని మండ లంలో శనివారం సిఐ టియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న సిఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన బంద్ లో అందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము, కర్రి అప్పారావు, బుద్ధా రంగారావు, కొవిరి అప్పలరాజు, కూండ్రపు సోము నాయుడు, చేపల తాతయ్య, సిరసపల్లి నాగేశ్వరరావు, ప్రగడ రాము , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల విడుదల కోసం పాకిస్తాన్ వాఘా బోర్డర్‌కి వెళుతున్న జానకిరామ్



విశాఖ సిటీ : ఆంధ్రప్రదేశ్ చెందిన 22 మంది మత్స్యకారులు పాకిస్తాన్ జైలు నుంచి విడుదల అవుతున్నట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి వర్తమానం అందటంతో పాకిస్తాన్ వాఘా బోర్డర్‌కు వెళ్తున్నట్లు విలేకరుల సమావేశంలో జానకిరామ్ తెలియజేశారు.

ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన 22 మంది మరియు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఇద్దరు మత్స్యకారులు 2018 నవంబర్ 26వ తేదీన గుజరాత్లోని వీరావల్ ప్రాంతంలో వేట సాగిస్తుండగా పాక్ సరిహద్దు లోకి ప్రవేశించారని 22 మంది మత్స్యకారులను పాకిస్తాన్ కోస్ట్ గార్డు అరెస్టు చేసి వారిని కరాచీ జైల్లో ఉంచడం జరిగినది.

ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వలస పక్షుల గా గుజరాత్ వెళ్ళి అక్కడ పాకిస్తాన్ జైలులో మగ్గుతున్న మత్స్యకారుల తాలూకా దీనస్థితి, స్వగ్రామంలో మత్స్యకార కుటుంబాలు పడుతున్న బాధలు వర్ణాతీతం గా మారాయి. 2018లో పాదయాత్రలో ఉన్న జగన్ గారిని బాధిత కుటుంబాలు కలవడంతో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి కి, మత్స్యకారులను విడిపించే బాధ్యత జగన్మోహన్ రెడ్డి అప్పగించారు. ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకార యువజన సమైక్య ఆధ్వర్యంలో పలు దఫాలుగా విజయ సాయి రెడ్డిని మత్స్యకార బాధిత కుటుం బాలతో వారి యొక్క ఇబ్బందులను తెలియజేయడం జరిగింది. మత్స్యకారుల విడుదల విషయంలో, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి రాజ్యసభలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. దఫ దఫాలుగా ఈ విషయం పై విజయసాయి రెడ్డి కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ అప్పటికప్పుడు చర్చలు జరుపుతూనే ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని మత్స్యకార నాయకుడు వాసుపల్లి జానకిరామ్ ఢిల్లీ తీసుకొని వెళ్ళి విజయసాయి రెడ్డి నాయకత్వంలో 11 డిసెంబర్ 2019 నాడు ఢిల్లీలోని కేంద్ర విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జయశంకర్ ని కలిసి కేంద్ర మంత్రి వద్ద బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాధిత కుటుంబాల బాధలు చూసి చలించిన కేంద్ర మంత్రి వెంటనే పాకిస్థాన్ ప్రభుత్వం తో చర్చలు జరపడం ప్రారంభించారు. భారత్- పాకిస్తాన్ రెండు దేశాలు కలిసి మత్స్యకారులను ఇచ్చిపుచ్చుకునే ఓపెన్ ఒప్పందం తో పాకిస్తాన్ జైలులో ఉన్న ఉత్తరాంధ్ర మత్స్యకారులను విడుదల చేస్తున్నట్లుగా కేంద్ర విదేశాంగ కార్యాలయానికి వర్తమానం అందింది. కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి తో జానకిరామ్ ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపడంతో పాకిస్థాన్ ప్రభుత్వం విడుదల చేస్తున్న మత్స్యకారులు తాలూకా జాబితాను కేంద్ర విదేశాంగ శాఖ ద్వారా జానకిరామ్ కు అందింది. ఈ నెల 5వ తేదీన కరాచీ జైలునుంచి మత్స్యకారులను విడుదల చేసి లాహోర్ తీసుకువచ్చి అక్కడి నుంచి 6వ తేదీన వాఘా బార్డర్ కు తీసుకొని వచ్చి అక్కడ మన కేంద్ర ప్రభుత్వానికి మత్యకారులను అప్పగిస్తారని విదేశాంగ శాఖ వారు జానకి రామ్ కు తెలపడంతో, ఉత్తరాంధ్ర మత్స్యకారులను వారి వారి స్వగ్రామాలకు చేర్చడం కోసం వాఘా బోర్డర్ కి వెళుతున్నట్లు జానకిరామ్ తెలియజేశారు.

ఈ సందర్భంగా మత్స్య కారులు విడుదలకు కృషి చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మోపిదేవి వెంకటరమణ కి, బొత్స సత్యనారాయణ గారికి, అవంతి శ్రీనివాసరావు కి, ఎంపీలు బెల్లాన చంద్రశేఖర్ కి, ఎంవి సత్యనారాయణ కి ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



ఎంతో కాలంగా విశాఖ ప్రజలను తన మిమిక్రి తో ఆనందింప చేసి తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించిన మిమిక్రీ చందుకు కుసన కల్చరల్ విశిష్ట పురస్కారాలు లో భాగంగా గాజువాక షార్ట్ ఫిలిం చిత్రంలో కళాకారులుగా నటించినందుకు పురస్కారం అందుకున్నారు అలాగే హరీష్ పట్నాయక్ మూడోసారి పురస్కారాలు అందుకున్నారు.



రాష్ట్ర రవాణా శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్‌ని శ్రీకాకుళం ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా కలెక్టర్ జె. నివాస్. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, రైతుల సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర ముఖ్య విషయాలపై మంత్రికి వివరించిన కలెక్టర్..




నరసన్నపేటలో లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమంలో నివాళులు అర్పిస్తున్న మంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాస్.. నరసన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరంగి మురళీధర్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట జంక్షన్ వద్ద వైఎస్ఆర్ క్రాంతి పథం (డిఆర్డిఏ) ఆధ్వర్యంలో గ్రామీణ వ్యాపారవేత్తల వస్తు ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ధర్మాన క ృష్ణదాస్

# ఏ నగరమైనా అది ప్రజల వల్ల అభివృద్ధి చెందాలి: గుడివాడ అమర్‌నాథ్

తాడేపల్లి: బోస్టన్ కమిటి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి సంబంధించి కొన్ని అంశాలను బేస్ చేసుకుని ముఖ్యమంత్రి జగన్‌కి నివేదిక సబ్ మిట్ చేసింది.దానిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఏదైతో వారు ప్రధాన అంశాలను రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని ఆరుప్రాంతాలుగా విభజించి కోస్తాంధ్ర,ఉత్తరాంధ్ర,ఉభయగోదావరి జిల్లాలు గాని,రాయలసీమ ప్రాంతానికి సంబ్యంధించి సమగ్ర నివేదికను అందచేశారు. ఇందులో ప్రధానంగా గతంలో శ్రీ క ృష్ణకమిటి రిపోర్ట్ ఇచ్చినా,శివరామక ృష్ణకమిటి నివేదిక,జిఎన్ రావు కమిటి నివేదిక ఇచ్చినా చెప్పిన అంశాలనే వారు కూడా ప్రస్తావించడం జరిగింది. రాష్ట్ర విభజన సమయంలో వేసిన శ్రీకృష్ణకమిటి ఏదైతే ప్రధానంగా రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తరాంధ్రకు చెందిన మూడు జిల్లాలు,రాయలసీమకు చెందిన నాలుగుజిల్లాలు ఈ ఏడు జిల్లాలు వెనకబాటు తనానికి గురైన జిల్లాలుగా గతంనుంచి కమిటిలు రిపోర్ట్ లు ఇస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాలు ఏ రకంగా వెనకబడి ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.రాయలసీమకు తాగు,సాగునీరు ఎంత అవసరమో వారు చెప్పారు.ఉత్తరాంధ్రకు చెందిన తాగు,సాగునీటి అవసరాలు కూడా చెప్పారు. రాష్ట్రంలో ఉన్న నిరక్ష్యరాస్యత,ఫిషరీష్ అభివ ృద్ధి లాంటి ప్రాధాన్యత అంశాలను ప్రస్తావించారు.ప్రపంచంలోని గ్రీన్ ఫీల్డ్ సిటీల ప్రయోగాలు ఏ రకమైన ఇబ్బందులకు గురయ్యాయనేది ప్రస్తావించారు.రాష్ట్రంలో చేపట్టాల్సిన ప్రాజెక్ట్ లు, కెనాల్స్ విస్తరణ లాంటి అనేక విషయాలను వారు పరిగణనలోనికి తీసుకున్నారు. ఇప్పటికే రెండున్నరలక్షల అప్పులు ప్రభుత్వంపై నెట్టేసి ఉన్న స్దితిలో తిరిగి కొత్త రాజధానిపై లక్షకోట్లు పెట్టుబడులు పెట్టి ఇబ్బందులు పడే ప్రయోగం మంచిది కాదని చెప్పారు.ప్రపంచంలోని అనేక దేశాలు ఇలాంటి ప్రయోగాలు చేసి ఏ విధంగా నష్టపోయాయో చెప్పారు. ఈరోజు ఏ రాజధాని అయినా ఏ నగరమైనా అది ప్రజల వల్ల అభివ ృద్ధి చెందాలి,నగరం అవ్వాలే తప్ప ప్రభుత్వమే నగరంగా అభివ ృద్ధి చేయడమనేది ఫెయిల్యూర్ కాన్సెప్ట్.ప్రపంచవ్యాప్తంగా ఆ విధంగా ఫెయిలైన 50 నగరాలను ప్రస్తావించారు.ఉదాహరణలు చెప్పారు. అలాంటి పరిస్దితులలో విశాఖ,కర్నూలు,అమరావతి మూడుర్యాజధానులుగా బాగుంటాయని ప్రతిపాదనలుగా వారు కూడా చేశారు.ఈ రాష్ట్ర సమగ్ర అభివ ృద్ధికి,13 జిల్లాల ప్రజల ఆకాంక్షలకు,ఆ ప్రాంతాలలో ఉన్న వనరులను బట్టి ఆ ప్రాంతాల అభివ ృద్ధికి ఇచ్చిన రిపోర్ట్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తోంది. కొన్ని పత్రికలలో చూశాం.మూడు ముక్కలు అని ప్ర్యధానంగా ప్రస్తావించాయి.ఈరోజు ఎందుకు రాష్ట్రాన్ని ముక్కలు చేసే ఆలోచనను ప్రజలకు కలిగించే ప్రయత్నం వారు చేస్తున్నారు.వారి ఉద్దేశ్యం ఏంటి.ఒక రాజ్యధాని ఉంటే మరో రాజధాని కట్టుకుంటే తప్పేముందనే భావన ప్రజలకు కలుగుతుంది. 13 జిల్లాలు సమానంగా అభివ ృద్ధి చేయాలనే తలంపుతో ముఖ్యమంత్రి జగన్ గారు ఉంటే వారు ఎందుకు ఆ రకమైన విషప్రచారం చేస్తున్నారు.అనేది ఆలోచన చేయాలి.ఎప్పుడో నాగార్జున సాగర్ డ్యామ్ ను 1955 లో నిర్మాణం చేపట్టారు. ఆ తర్వాత శ్రీశైలం కట్టారు.ఇప్పుడు తాజాగా గోదావరిపై పోలవరం కడుతున్నారు.ఒక దగ్గర కట్టినంతమాత్రాన మరోచోట అభివ ృద్ధి చేయకూడదనే ప్రస్తావన ఎందుకు చేస్తున్నారో అర్దం కావడంలేదు. ఒక దగ్గర పరిపాలన,మరోచోట అభివ ృద్ధి జరిగినప్పుడు ఏ రకమైన ఫలితాలు వచ్చాయో మన రాష్ట్రం ఉదాహరణగా దేశానికి కనపడుతోంది.తెలంగాణాలో జరిగిన ఉద్యమం.ఆరోజు వెనకబాటునేపద్యంలో 1960%--%70లలో ఉద్యమం జరిగింది.కాని 2001 తర్వాత జరిగిన ఉద్యమం మనందరికి తెలుసు. అది కేవలం హైద్రాబాద్ కోసం జరిగిన ఉద్యమంగా మనం చూశాం.మరి అలాంటి పరిస్దితి తిరిగి రాకూడదని అన్ని ప్రాంతాలలో అబివ ృద్ధి జరగాలని,ఆయా ప్రాంతాలలో వనరులను బట్టి సదుపాయలను బట్టి అభివ ృద్ధి చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. విషప్రచారం చేసి ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి ప్రాంతాలకు ప్రాంతాలకు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు టిడిపి ఎందుకు చేస్తోంది.అనేది అర్దం కావడంలేదు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు పలు ప్రాంతాలలో ఉద్యమాలు నడిచాయి.హైకోర్టు బెంచి కావాలని క ృష్ణా,గుంటూరులలో కర్నూలలో ఉద్యమాలు జరిగాయి. ఇప్పటికీ టిడిపి సన్నాయి నొక్కులు నొక్కుతా ఉంది.డీసెంట్రలైజేషన్ కు వ్యతిరేకం కాదని మాట్లాడుతూనే విమర్శలు చేస్తున్నారు.గౌరవముఖ్యమంత్రి ఏలూరు సభలో చాలా క్లియర్ గా చెప్పారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతిపేదవారికి అన్ని సంక్షేమ పధకాలు అందిస్తున్నాం.పరిపాలనను కూడా అన్ని ప్రాంతాలకు విభజించి అందించాలని ప్రయత్నిస్తున్నామనిచెప్పారు. అన్ని ప్రాంతాలకు నీరు,నిధులు,పరిపాలన ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నారు.కేవలం 29 గ్రామాలలో టిడిపి చేస్తున్న ఉద్యమం అదేదో జాతీయ సమస్యగా చిత్రీకరిస్తున్నారు.కాని అది జాతి సమస్యను జాతీయసమస్యగా చిత్రీకరిస్తున్నారని చెప్పవచ్చు. ఆ ప్రాంతంలోని ప్రజలు, ఆ ప్రాంతంలో భూములు ఇచ్చిన రైతులు అందరికి ప్రభుత్వం తరపున మాట ఇస్తున్నాం.వారినుంచి తీసుకున్న భూములకు అభివ ృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తామని అనేక సందర్భాలలో చెప్పిఉన్నాం.నిన్న ఇచ్చిన బోస్టన్ కమిటి నివేదికలో కూడా ఆ ప్రాంతానికి సంబంధించిన ఎడ్యుకేషన్,వ్యవసాయ,ఫిషరీస్ హబ్ గా తయారుచేయాలని ప్రతిపాదనలు ఇచ్చింది. నదికి ఐదుకిలోమీటర్లలోపు ఉన్న నిర్మాణాలు మంచిది కాదని అనేక కన్సల్టెంట్స్ చెప్పాయి. ఆ ప్రాంతంలో నిర్మాణానికి ఎంతఖర్చుఅవుతుందనే దానిపై వారు అనుమానాలు వ్యక్తం చేశారు.ఇన్ని పరిస్దితుల మధ్య లక్షకోట్ల పెట్టుబడులు ఇక్కడ ఖర్చు చేయాల్సివస్తే మిగిలిన ప్రాంతాలు ఏమైపోవాలి. ఉత్తరాంధ్రజిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 16 వేల కోట్ల రూపాయలు వ్యయం అవుతుంది.దానికి నిధులు ఎక్కడనుంచి తేవాలి.గోదావరి%--%పెన్నా అనుసంధానానికి 60 వేల కోట్లు కావాలి.రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా విద్య,వైద్యాన్ని ప్రజలకు అందించేందుకు నాడునేడు కింద పథకాలు చేపట్టాలంటే 30 వేల కోట్లు కావాలి.ఇవన్నీ ఎక్కడనుంచి తేవాలి. రాయలసీమ ప్రాంతంలో సాగుకాలవల సామర్ధ్యం పెంచడానికి 20 వేల కోట్లు కావాలి.ఇన్ని ప్రాంతాలఅభివ ృద్ధికి ఇన్ని లక్షలకోట్ల రూపాయల అవసరమవుతున్న తరుణంలో అమరావతికోసం లక్షకోట్ల రూపాయల పెట్టుబడితో మీ రియల్ ఎస్టేట్ కోసం పెట్టుబడి పెట్టటాన్ని రాష్ట్ర ప్రజలు హర్షించడం లేదు. విశాఖప్రాంతంలో స్టీల్ ప్లాంట్ కోసం విశాఖఉక్కుఆంధ్రుల హక్కు అని 26 వేల ఎకరాలు ఇచ్చి ప్రజలు చేసిన త్యాగం, త్యాగం అంటారు. స్టీల్ ప్లాంట్ ,ఎన్టీపిసి,నూతనంగా నిర్మిస్తున్న బార్క్ కోసం ఎన్ ఓ ఏబి కోసం 30 వేల ఎకరాల ఇచ్చిన ప్రజలది త్యాగం అంటే ఈ ప్రాంతంలో చంద్రబాబును పక్కన కూర్చోబెట్టుకుని మా భూములు రేట్లు తగ్గిపోతున్నాయని చేసిన ఉద్యమం ఎక్కడా లేదు. మా పిల్లల భవిష్యత్తు బాగుండాలనో అభివ ృద్ధి చెందాలనో,ఉపాధి అవకాశాలు రావాలనో చేసిన త్యాగాలను త్యాగం అంటారు.రేట్లు పెరగాలని కోరుకుంటూ చేసేది ఉద్యమం అంటారా?ఏమంటారో తెలియని పరిస్దితి. గత ఐదు సంవత్సరాలలో మీ రాజధాని ఏంటి అని చెప్పలేని పరిస్దితి.అమరావతి అనేది పెద్ద స్కామ్ అని,ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని దేశవ్యాప్తంగా మాట్లాడుకున్న సందర్బాలు. భువనేశ్వరి వ్యాపారంలో భాగంగా అక్కడకు వచ్చినట్లు కనిపిస్తుంది.హెరిటేజ్ కోసం భూములు కొన్నారు.అందుకే ఉద్యమంలోభాగస్వాములయ్యారు.వెన్నుపోటు సమయంలో బయటకు రాలేదు.విభజన సమయంలో బయటకు రాలేదు.అన్యాయాలు జరిగేటప్పుడు ఆమె రాలేదు.ఇప్పుడు ఇదంతా చూసి ప్రజలు ముక్కునవేలేసుకుంటున్నారు. శ్రీ వైయస్ జగన్ ఆలోచనలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి సాదిస్తాయనే ప్రజలందరూ పండుగ వాతావరణంలో ఉన్నారు.ఆయన ప్రతిపాదనలకు కమిటీల రిపోర్ట్ లను సమర్దిస్తున్నారు. గత ఆరునెలలుగా ఇదేరకంగా పులివెందుల పంచాయితీ అనే విమర్శలు చేస్తూ టిడిపి వారు మాట్లాడటం చూశాం.పులివెందుల పంచాయితీ అంటే పేదలకు వైద్యం అందించాలని ఆరోగ్యశ్రీ పథకం తీసుకురావడం,ఫీజురీయంబర్స్ మెంట్ తీసుకురావడం,చదువుకోవాలనుకునే వారికోసం అమ్మ ఒడి ప్రవేశపెట్టడం,సాగునీరు తాగునీరు అందించేందుకు ప్రాజెక్టులు తీసుకురావడం,స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటైజ్ కాకుండా చేయడం ఇలాంటివి పులివెందుల పంచాయితీనా సమాధానం



చెప్పాలి. చంద్రబాబు ఉద్దేశ్యంలో పులివెందుల పంచాయితీ అంటే ఏంటో తెలియడం లేదు.విశాఖపట్నం నగరం అందర్ని స్వాగతించిన నగరం.ఆ నగరానికి మేలు చేయాలని,మంచి చేయాలని జగన్ గారు ప్రతిపాదన తీసుకువచ్చారు. సిఆర్ రెడ్డి విశాఖను సిటీ ఆఫ్ డెస్టినీగా పెట్టడం జరిగింది.అందరి తలరాతలను మార్చే నగరం,భవిష్యత్తును నిర్ణయించే నగరం.వెస్ట్ వైపు ముంబాయి ఉందో ఈస్ట్ వైపు విశాఖ ఆ స్దాయిలో అభివ ృద్ధి చెందుతుందనే భావిస్తున్నాం. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమ్యాధానమిస్తూ... అధికారం దూరమయ్యే సరికి చంద్రబాబు ఫ్రస్టేషన్ లో ఉన్నారు.సిఆర్ డిఏ ప్రాంతంలో ఆరునెలల క్రితం ఎన్నికలు జరిగాయి.ఆ పరిదిలోని 30 నియోజకవర్గాలలో పట్టుమని మూడు సీట్లు గెలవలేకపోయారు.సొంతకుమారుడు గెలవలేకపోయారు.మాండెట్ కోసం ప్రజలవద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు.అధికారతాపత్రయం కోసం తిరిగి ప్రజల వద్దకు వెళ్తే టిడిపికి ఉన్న మూడు సీట్లు పోతాయి. శ్రీ క ృష్ణకమిటికి,శివరామక ృష్ణన్ కమిటికి,జిఎన్ రావు కమిటికి,బోస్టన్ కన్సల్టెంట్ కు చట్టబద్దత లేదు.వారి ఉద్దేశ్యంలో చట్టబద్దత ఉన్న కమిటి ఏంటంటే నారాయణ,గల్లాజయదేవ్ లాంటి వారితో వేసినవి మాత్రమే అని బావిస్తున్నారు. మూడు ప్రాంతాలలో ఉన్న పరిస్దితులను ప్రజలముందు పెట్టాం.వాటిలో తేడాలుంటే చెప్పవచ్చు. ఉత్తరాంధ్రలో టిడిపి నేతలు కూడా విశాఖ కార్యానిర్వహక రాజధానిగా ఆహ్వానించారు.దానిని సమర్దించకపోతే ఆ ప్రాంతానికి ద్రోహులుగా మిగిలిపోతారు. అశోకగజపతిరాజు కూడా వ్యతిరేక ప్రకటన చేశారు.టిడిపిలో చేరినప్పుడే రాజుగారు భటుడుగా మారిపోయారు. పవన్ కల్యాణ్ ను చూస్తే జాలివేస్తోంది.ఆయనేమి పెద్ద ఎక్స్ పర్ట్ కాదు.ఈరోజు రాజధాని ప్రాంతాల ప్రతిపాదనల గురించి మాట్లాడే ఎక్స్ పర్ట్ అని నేను అనుకోవడంలేదు.ఆయన దేనిలో ఎక్స్ పర్ట్ అనేది ప్రజలకు తెలుసు.చంద్రబాబు,పవన్ కల్యాణ్ లు రాజకీయపార్టీలను నడిపే నైతిక హక్కులను కోల్పోయారు.

## 'మ్యాక్స్ మోస్ట్ ఫ్యాషనేబుల్ ఫ్యామిలీ' పోటీని పూర్తి చేసిన మ్యాక్స్





విశాఖపట్నం: భారతదేశం యొక్క ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ తన యొక్క 'మ్యాక్స్ మోస్ట్ ఫ్యాషనేబుల్ ఫ్యామిలీ' పోటీ అట్టహాసంగా నిర్వహించిన గ్రాండ్ ఫినాలేతో ముగించింది. జనవరి 4వ తేదీన విశాఖపట్నంలోని సీఎంఆర్ సెంట్రల్ మాల్ లో ఈ ఫినాలే జరిగింది.

విశాఖపట్నం నగరంలోని మోస్ట్ ఫ్యాషనేబుల్ కుటుంబాన్ని గుర్తించేందుకు నగరంలో నిర్వహించిన పోటీ 'మ్యాక్స్ మోస్ట్ ఫ్యాషనేబుల్ ఫ్యామిలీ'. మ్యాక్స్ ఫ్యాషన్ యొక్క విలువైన వినియోగదారులు, కుటుంబ సభ్యులతో కలిసి స్టైల్ మరియు ఫ్యాషన్ పట్ల తమ మక్కువను దాటుకునేందుకు మ్యాక్స్ అందించిన వేదిక ఈ పోటీ.



ఈ ఈవెంట్ లో అనేక ఉత్సాహవంతమైన కుటుంబాలు ర్యాంప్ పై నడుస్తూ తమ ఉత్సాహాన్ని మరియు తపనను దాటిచెప్పాయి. మ్యాక్స్ మోస్ట్ ఫ్యాషనబుల్ ఫ్యామిలీ గ్రాండ్ ఫినాలే పోటీలో డాక్టర్ జీ. సంగీత కుటుంబం విజేతగా నిలిచారు.

ఈ సందర్భంగా మాక్స్ ఫ్యాషన్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల హెడ్ ప్రశాంత్ పాల్ మాట్లాడుతూ మా వినియోగదారులు ఆహ్లాదకరమైన, ఉత్సాహవంతమైన కార్యక్రమాల్లో పాల్గొనేలా మేం నిత్యం క ృషి చేస్తుంటాం. సకుటుంబ సమేతంగా షాపింగ్ చేయడానికి వేదికగా ఉన్న మాక్స్ వినియోగదారులతో మరింత బలమైన సంబంధాలను కలిగి ఉండేందుకు ఈ పోటీని నిర్వహించాం. ఆహ్లాదకర రీతిలో వినియోగదారులకు మ్యాక్స్ కు మధ్య అనుబంధాలు బలపడేందుకు ఈ పోటీని చేపట్టాం. వైజాగ్ లో ఇప్పటికే మాకు 3 స్టోర్లు ఉన్నాయి. నగరం యొక్క ఫ్యాషన్ ఆసక్తులను ద ృష్టిలో ఉంచుకొని మరిన్ని స్టోర్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మ్యాక్స్ ను ఇష్టపడుతున్నందుకు మరియు మద్దతు అందిస్తున్నందుకు ప్రత్యేక క ృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.

## స్వాత్మానంద ఆశీస్సులు అందుకున్న మంత్రి



గుంటూరు : హిందూ ధర్మ ప్రచార యాత్రలో భాగంగా గుంటూరు నగరంలో పర్యటిస్తున్న విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతిని కలిసి దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.శనివారం గుంటూరు వచ్చిన మంత్రి మర్యాదపూర్వకంగా స్వామీజీని కలిశారు. హిందూ ధర్మ ప్రచార యాత్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ వెంట గుంటూరు ఎమ్మెల్యేలు ముస్తాఫా, ముద్దాలి గిరిధర్, సిమ్స్ విద్యాసంస్థల అధినేత భీమనాదం శిరీష భరత్ రెడ్డి దంపతులు ఉన్నారు.

## నా అభిప్రాయం చెప్పడం సరైంది కాదు: కోహ్లి

న్యూఢిల్లీ: అసోంలో తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాబోవని టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి పేర్కొన్నాడు. తమ భద్రతకు వచ్చే ముప్పేమీ లేదని, గువాహటిని సురక్షితం నగరంగా భావిస్తున్నట్లు తెలిపాడు. శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌కు టీమిండియా సమాయత్తమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గువాహటిలో ఆదివారం జరుగనున్న తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియా తలపడనుంది. అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా అసోంలో తీవ్రస్థాయిలో ఆందోళనలు చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా దాదాపు 3 వేల మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. నిరసనల్లో హింసకు పాల్పడ్డారంటూ 190 మందిని అరెస్టు చేశారు.

## రిటైర్మెంట్ ప్రకటించిన ఇర్ఫాన్ పఠాన్

న్యూఢిల్లీ: టీమిండియా బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని రకాల ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ.. గంగూలీ, ద్రవిడ్, లక్ష్మణ్ వంటి క్రికెట్ దిగ్గజాలతో డ్రెస్సింగ్ రూం పంచుకోవడం అద ృష్టంగా భావిస్తున్నానన్నాడు. తనకు ఇన్నాళ్లు మద్దతుగా నిలిచిన అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. క్రికెట్‌కు వీడ్కోలు పలికినా అభిమానులు తనకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నాడు. గుజరాత్‌లోని వడోదరలో 1984లో జన్మించిన ఇర్ఫాన్ 2003లో జాతీయ జట్టులో చోటు సంపాదించుకున్నాడు. అదే ఏడాది డిసెంబరులో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. ఆ మరుసటి ఏడాదే వన్డేల్లోనూ ప్రవేశించి సత్తా చాటాడు. ఇక ఇర్ఫాన్ పఠాన్ భారత్ తరఫున మొత్తం 120 వన్డేలు, 29 టెస్టులు, 24 టీ20లు ఆడాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి మొత్తంగా 306 వికెట్లు తీశాడు. వన్డేల్లో 173, టెస్టుల్లో 100 వికెట్లు పడగొట్టాడు.




## నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్
## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విశాఖసిటీ : స్థానిక రామ్‌నగర్‌లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాసా అంతరిక్ష పరిశోధన సంస్థ అమెరికా వారు నిర్వహించిన నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ (2019-20)లో పాల్గొని చక్కని ప్రతిభను కనబరిచారు. 'మానవ నివాసాలు, అంతరిక్షములో నిర్వహించడం' అనే అంశంపై ప్రాజెక్టును (నిర్వహించి) రూపొందించి తమ సత్తా చాటారు. ప్రస్తుతం భూమిపై పర్యావరణ సమస్యలు, గ్లోబల్ వార్మింగ్ పర్యవసనాలు కారణంగా మానవుని జీవనం భవిష్యత్‌లో క్లిష్టతరంగా మారుతుందని, దీనికి శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిర్వహించిన పోటీ పరీక్షల్లో భాగంగా 'నాసా సెటిల్మెంట్'కు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే శ్రీ చైతన్య లక్ష్యమని ప్రిన్సిపాల్ డి.భానుగణేష్ తెలియజేశారు. విద్యార్థులకు 'నాసా కిట్ల'ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.భానుగణేష్, పాఠశాల డీన్ అప్పారావు, విద్యార్థులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఘనంగా మొగ్గ ఆదినారాయణ జన్మదిన వేడుకలు



ఆరిలోవ: ఆరిలోవలో శనివారం మాజీ 1వ వార్డ్ అధ్యక్షుడు మొగ్గ ఆదినారాయణ జన్మదిన మరియు షష్ఠి పూర్తి మహోత్సవ వేడుకలో వైకాపా నగర అధ్యక్షులు వంశీక ృష్ణ శ్రీనివాస్ పాల్గొని, శాలువా కప్పి,పుష్ప గుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీ ఏం ఆర్ డీ ఏ ఛైర్మెన్ ద్రోణంరాజు శ్రీనివాస్ , అక్కరమాని వెంకట్రావుతో పాటు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం 1వ వార్డ్ లో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రికెట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంట ఉన్నారు.




# ఆగని అక్రమ నిర్మాణం

### మాధవధార ప్రాంతంలో ఒక పార్టీ నాయకుడు అండదండలతో అక్రమ నిర్మాణాలు
### రాత్రి సమయంలో నిర్మాణాలు, గంటల వ్యవధిలో బోర్
### అక్రమ నిర్మాణాలను ఆడుకున్న జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై స్థానిక వైకాపా నాయకుడు దౌర్జన్యం
### వెనుతిరిగిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది

కంచరపాలెం : జివియంసి 39వ వార్డు పరిధి మాధవధార ప్రాంతంలో ఒక పార్టీ నాయకుడు అండదండలతో అక్రమ నిర్మాణం జోరుగా సాగుతుంది . కేవలం నిర్మాణానికి సంబందించి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని ఎటువంటి అను మతులు మంజూరవకుండానే నిర్మాణాలు చేపట్టడం కొసమెరుపు. ఈ విషయమై జీవీఎంసీ జోన్ -4 అదికారులకు సమాచారమందడంతో అక్రమ నిర్మాణాలు నిలిపేందుకు సదరు స్థలాని శనివారం ఉదయం టౌన్ ప్లానింగ్ సిబ్బంది వెళ్లారు. ఈక్రమంలో అక్కడికి వెళ్లిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది పై నిర్మాణదారులు, వారి అనుచరులు దురుసుగా ప్రవర్తించడంతో చెసేది లేక టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్కడినుండి వెనుతిరిగారు. వాస్తవానికి మాధవధార ప్రాంతంలో కొంత బాగం గ్రామ కంఠంలో ఉంది. దీంతో ఆప్రాంతాన్ని 22ఏ లో చేర్చారు. నిబంధనల ప్రకారం ఆప్రాంతంలో ఎటువంటి రిజిస్రేషన్లు కానీ నిర్మాణాలకు కానీ ప్లాన్ మంజూరు చేయడం కుదరదు అయిన అక్రమదారులు సబ్ డివిజన్ పెరుతో రిజిస్ట్రేషన్లు చేసి ఆన్ లైన్ లో నిర్మాణాలకు దరఖాస్తు చేస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తునాయి. ఈ విషయమై జీవీఎంసీ ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇదిలా వుండగా మాధవధార ప్రాంతం గిరి ప్రదక్షణ కు వెళ్ళే రహదారి కి ఆనుకొని ఉన్న ప్రాంతంలో కొంత బాగం దేవదాయ శాఖకు చెందిన ప్రభుత్వ స్థలం కూడా ఉందని ఈ ప్రాంతంలో సంబంధిత అదికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి కంచెలను ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు అమర్చాలని పులువురు కోరుతున్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ĸ Phone : 2564353, Fax : 0891-2569004 ĸ e-mail: vijayabhanudaily@gmail.com